నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

స్టూడియోలో భారీ అగ్నిప్రమాదం

ముంబై, జులై 29: దేశ ఆర్థిక రాజధాని ముంబైలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అంధేరి ప్రాంతంలోని చిత్రకూట్ స్టూడియోలో శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనా స్థలానికి ఎనిమిది అగ్నిమాపక యంత్రాలు, రెండు వాటర్ ట్యాంకర్లు చేరుకున్నాయి.

మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు సిబ్బంది శ్రమిస్తున్నారు. డీఎన్ నగర్ ప్రాంతంలోని భవనంలో 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని షాపులో అగ్నిప్రమాదం జరగ్గా మంటలు వ్యాపించాయని తెలిసింది. అగ్నిప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది

హైదరాబాద్ శనివారం 30-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 294 పేజీలు:6 వెల: రూ.1/-

హైదరాబాద్‌లో ఈదురుగాలులతో భారీ వర్షం

హైదరాబాద్, జులై 29: హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నది. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, బాచుపల్లి, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, మలక్‌పేట, చాదర్‌ఘాట్‌లో వర్షం కురుస్తున్నది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, బాలానగర్, గాజులరామారాం, సూరారాం, అంబర్‌పేట, గచ్చిబౌలి, టోలిచౌకి, నేరేడ్‌మెట్, కుషాయిగూడ, రాయదుర్గంతోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. హయత్‌నగర్, వనస్థలిపురంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తున్నది. ఇదిలా ఉండగా.. భారీ మేఘాలు నగరాన్ని కమ్మేడంతో చీకట్లు కమ్ముకున్నాయి.ఒక్కసారిగా వర్షం కురవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా ఉండగా.. రాబోయే రెండు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా.. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, జనగామ, సిద్ధిపేట, కరీంనగర్, ఖమ్మం, వికారాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షపాతం నమోదైంది. ఇవాళ అత్యధికంగా సిద్ధిపేటలోని శనిగరంలో 4.6, కరీంనగర్‌లోని బూరుగుపల్లిలో 4.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

త్వరలో ముసరాంబాగ్, చాదర్ ఘాట్ నూతన బ్రిడ్జిల నిర్మాణం : మంత్రి తలసా

హైదరాబాద్, జులై 29: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపునకు గురైన ముసరాం బాగ్,చాదర్ ఘాట్ బ్రిడ్జిలను మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ పరశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ..ముసరాం బాగ్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.52 కోట్లు, చాదర్ ఘాట్ నిర్మాణానికి రూ.42 కోట్లు మున్సిపల్ మంత్రి కేటీఆర్ చొరవతో నిధులు మంజూరయ్యాయన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

ప్లాస్టిక్ జెండాలతో ప్రమాదం..

న్యూఢిల్లీ, జులై 29: దేశ వ్యాప్తంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్ట్ 15వ తేదీన పండ్రాగస్ట్ వేడుకలు నిర్వహిస్తోండగా.. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవంగా జరుపు కుంటున్నారు. ప్రపంచంలో ఏ ప్రజాస్వామ్య దేశం కూడా రెండు వేడుకలను జరుపుకోదు. భారత దేశం విభిన్న సంస్కృతులు, జాతుల సమ్మేళనం. అందుకే రెండు వేడుకలను పండుగగా జరుపుకుంటోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు అయిన సంద ర్భంగా కేంద్రం "హర్ ఘర్ తిరంగా" పేరుతో ఇంటింటికి జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టింది.

ఇందులో భాగంగా జెండా నిబంధనలలో కొన్ని మార్పులు చేస్తూ వివిధ రాష్ట్రాల/ కేంద్రపాలి త ప్రాంతాలకు కేంద్రం తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. దేశంలో ఎక్కడ ప్లాస్టిక్ జెండాను ఎగరేయొద్దని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని, ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్ టు నేషనల్ ఆనర్ యాక్ట్ 1971 కింద చర్యలు తీసుకుంటామని, అలాగే ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ప్రకారం నిబంధనలను అతిక్రమించొద్దు అని, అలా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కేంద్రం గత ఏడాది హెచ్చరించింది. స్వాతంత్ర, గణ తంత్ర దినోత్సవాల సందర్భంగా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ జెండాలే దర్శనమిస్తున్నాయి. వేడుకల అనంతరం ఇవి మురికి కాల్వల్లో, రహదారులపై కన్పిస్తున్నాయి.

సీఎం కేసీఆర్‌తో అఖిలేష్ యాదవ్ భేటీ

న్యూఢిల్లీ, జులై 29: తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్ శుక్రవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు జాతీయ రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. దాదాపు రెండుగంటలకుపైగా భేటీ కొనసాగింది. దేశ రాజకీయాల్లో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు, వాటిని ఎదుర్కొనేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే విషయంపై చర్చించినట్లు సమాచారం. అఖిలేష్ యాదవ్ వెంట సమాజ్ వాది పార్టీ ఎంపీ రాంగోపాల్ యాదవ్ ఉన్నారు.

కేవీబీఆర్ పార్కు వాకర్స్‌కు గుడ్ న్యూస్.. ఆన్ లైన్‌లో వాకర్స్, విజిటర్స్ పాసులు

హైదరాబాద్, జులై 29: నగరంలోని కొత్తగూడ కేవీబీఆర్ బొటానికల్ పార్క్ వాకర్స్ వార్షిక, నెల వారీ పాసుల రెన్యువల్, కొత్త పాసులకు దరఖాస్తు, సందర్శకుల ప్రవేశ టికెట్ల ఆన్ లైన్ సేవలను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేవీబీఆర్ బొటానికల్ గార్డెన్ వెబ్ సైట్ ను ఆవిష్కరించి ఆన్ లైన్ సేవలను ప్రారంభించారు. అనంతరం బొటానికల్ గార్డెన్ థీమ్ పార్క్ బ్రోచర్‌ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థకు ఊఆఈఅ బ్యాంక్ ఇచ్చిన రూ. 87.75 లక్షల చెక్కును మంత్రి కి అందజేశారు. చిల్డ్రన్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో మొక్కల పెంపకానికి ఈ నిధులను వెచ్చించనున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు బాధ్యతగా మొక్కల పెంపకానికి విరాళం ఇచ్చిన ఊఆఈఅ బ్యాంక్ ప్రతినిధులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే గంధ్ర వెంకటరమణా రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్. ఎం. డోబ్రియల్, పీసీసీఎఫ్ (కంపా) లోకేష్ జైస్వాల్, అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

వైల్డ్‌లైఫ్ ఎవిడెన్స్ కలెక్షన్ కిట్‌ను ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, జులై 29: వన్యప్రాణుల సంరక్షణతో పాటు వాటి డేటాను భద్రపర్చేందుకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ సొసైటీ ప్రత్యేకంగా రూపొందించిన వైల్డ్‌లైఫ్ ఎవిడెన్స్ కలెక్షన్ కిట్ ను మంత్రి అరణ్య భవన్‌లో ఆవిష్కరించారు.

కిట్ పని తీరు, సాంపిల్స్ సేకరణ, వైల్డ్‌లైఫ్ ఆఔం పరీక్షల విశ్లేషణ, తదితర అంశాలను వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ సొసైటీ (చిఆూ) ప్రతినిధులు మంత్రికి వివరించారు. వన్యప్రాణుల వధించినప్పుడు నేర పరిశోధనలో భాగంగా ఆ ప్రాంతం నుంచి ఆధారాలను సేకరించడం, లేదా అవి సహజ మరణం పొందినప్పుడు కానీ వాటి పాదముద్రలు, గోళ్లు, వెంట్రుకలు, పెంట, మాంసాహార అవశేషాల సేకరించి వాటి డీఎన్ఏ పరీక్షల కోసం జి.ూ.ఎ., చి..ఎ.ఎ., అఅఓః పంపుతామని తెలిపారు.

విచారణ సమయంలో న్యాయస్థానాల్లో ఈ పరీక్షల రిపోర్టును సమర్పించినప్పుడు..వాటి ఆధారంగా వేటగాళ్లకు శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. నేర పరిశోధనలో ఆధారాల సేకరణలో ఫోరెన్సిక్ విభాగం ఎంతో కీలకమైందని, అలాగే అంతరించిపోతున్న వన్యప్రాణుల రక్షణకు ఇలాంటి ఆధునిక శాస్త్రీయ పద్ధతులు ఎంతగానో ఉపయోగపడుతాయని మంత్రి అన్నారు.

తద్వారా వేటగాళ్ళు జంతువులను వధించే ఘటనలు తగ్గుముఖం పడతాయని తెలిపారు.

అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే గంధ్ర వెంకటరమణా రెడ్డి, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్. ఎం. డోబ్రియల్, పీసీసీఎఫ్ (కంపా) లోకేష్ జైస్వాల్, అటవీ అభివృద్ధి సంస్థ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, హైదరాబాద్ టైగర్ కర్జర్వేషన్ సొసైటీ డైరెక్టర్ ఇమ్రాన్, చిఆూ ఇండియా లీగల్ హెడ్ శ్యామ.కే, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ముగిసిన 50 గంటల నిరవధిక నిరసన.. రెండు రాత్రులు ధర్నాలోనే 'వద్దిరాజు'

న్యూఢిల్లీ, జులై 29: రాజ్యసభలో ప్రజా సమస్యలపై చర్చ జరపాలన్న ఎంపీల సస్పెన్షన్ కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఇచ్చిన 50 గంటల నిరవధిక ధర్నా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించింది. శుక్రవారంతో ఆందోళన ముగిసిన నేపథ్యంలో జాతీయ మీడియా సైతం దీన్ని ప్రముఖ అంశంగా తీసుకుంది. 50 గంటల నిరవధిక నిరసనలో టీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రెండు రోజులు రాత్రంతా ధర్నా శిబిరంలోనే గడిపారు. పార్టీ ఇచ్చిన పిలుపుకు కట్టుబడి మొక్కవోని లక్ష్యంతో పార్లమెంట్ ఆవరణలో నేలపై నిద్రించి తన నిబద్ధతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు, జీఎస్టీ భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యయుతంగా పార్లమెంట్లో చర్చ జరపాలని కోరిన ఎంపీలపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలన్నారు. ఇప్పటికే పార్లమెంట్ లో రెండు వారాలుగా ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా ప్రభుత్వం తాత్సారం చేసిందని, ఇకనైనా చర్చకు అనుమతి ఇవ్వాలని వద్దిరాజు రవిచంద్ర కోరారు.

క్రమశిక్షణ పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను సులభంగా అధిగమించవచ్చు : ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

- జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, జులై 29 (నేటినిజం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉద్యోగాల నోటిఫికేషన్లో భాగంగా ఎస్సై మరియు కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సహకారంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 200 మంది అభ్యర్థులకు నవభారత్ నందు గల కెఎస్ఏం మైనింగ్ కళాశాలలో గత 60 రోజులుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పోలీస్ అధికారులు, సిబ్బందితో ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ మేధ ఇన్స్టిట్యూట్, కొత్తగూడెం అధ్యాపక బృందంతో ప్రతిరోజూ తరగతులు నిర్వహించి, ఆర్మడ్ రిజర్వ్ విభాగం నుండి నిపుణులైన పోలీస్ అధికారులు, సిబ్బందితో శారీరక ధారుడ్య శిక్షణ అందించడంతో పాటు వారికి భోజన వసతులను కూడా కలిపించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ కలిగి ఉండి, పట్టుదలతో శ్రమిస్తే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు.

ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అభ్యర్థులంతా పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రిలిమినరి పరీక్ష అనంతరం ఎంపిక కాబడిన అభ్యర్థులకు మెయిన్స్ కొరకు మరలా శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తే ఎంతగానో సంతోషిస్తామని అన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ కి, కళాశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు, కొత్తగూడెం డీఎస్పీ జి.వెంకటేశ్వర బాబు, కళాశాల ప్రిన్సిపాల్ పున్నం చందర్, ఆర్ఐలు సోములు, కామరాజు, సుధాకర్, నాగేశ్వరరావు, ఎస్సై నరేష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



యూనివర్సిటీ పట్టాలు చిత్తు కాగితాలుగా మారనున్నాయా?!

అధికారిక గణాంకాల ప్రకారం 2018లో దేశవ్యాప్తంగా 64.7 లక్షల విద్యార్థినీవిద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందగా, 20 లక్షల యువత పీజీ పట్టాలు పొందారు. డిగ్రీ పొందిన యువతలో సాంప్రదాయ బిఏ, బికాం, బియస్సీ, లా, ఇంజనీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ లాంటి కోర్సులు పొందడం గమనించారు. డిగ్రీ, పీజీ పట్టాలు పొందిన యువ భారతీయులు ఉద్యోగ ఉపాధులు కొరవడి డిగ్రీ సర్టిఫికెట్లు వ్యర్థ కాగితాలుగా మారి యువతను ఎగతాళిగా, జాలిగా చూస్తున్నాయి. ప్రతి ఏట దేశంలో దాదాపు 14 లక్షల వరకు ఇంజనీరింగ్ పట్టాలు పొందిన యువత మార్కెట్‌లో ఉద్యోగాల వేటలో విఫలయత్నాలు చేస్తూ అలసి పోతున్నారు.

ప్రతి ఏట 60-70 లక్షల యువత డిగ్రీలు పొందునప్పటికీ వేలల్లో కూడా ఉద్యోగాలు దొరకడం లేదు. అర్హతకు తగిన ఉద్యోగాలు కరువైనప్పటి కనీసం అటెండర్, గుమాస్తా లాంటి తక్కువ వేతనం, అర్హత కలిగిన ఉద్యోగాలు కూడా లభించడం లేదు. సాలీనా కొన్ని కోట్ల విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర బోర్డు పరీక్షల ద్వారా సర్టిఫికేట్లు పొందుతూ, అందులో 50 శాతం యువత ఉన్నత చదువులు చేయలేక ఉద్యోగ ఉపాధుల వేటలో వ్యర్థ జీవితాలు గడుపుతున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ అర్హత కలిగిన బి ఏడ్, డి ఏడ్ పట్టాలు పొందిన యువత ఉప్పటికీ అందులో కొద్ది శాతానికి కూడా ఉద్యోగాలు లభించడం లేదు, ఒకవేళ లభించినా కనీసం 10,000/- నెలసరిలా వేతనం కూడా కరువైంది. ఉన్న కొద్ది పాటి ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో ఆశ్రిత పక్షపాత రాజకీయ జోక్యం, అవినీతి రాక్షస క్రీడలో జ్ఞాన సంపన్న అర్హులకు ఈ ఉద్యోగాలు దొరకడం లేదు. ఈ విషయాన్ని నేడు పశ్చిమ బెంగాల్‌లో బయటపడ్డ ఉపాధ్యాయ ఉద్యోగాల ఎంపికలో వందల కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలిడం విచారకరం.

2022లో సిబియస్‌సి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు 19.77 లక్షలు ఉన్నారు. 2020-21లో కరోనా విజృంభణతో అందరు విద్యార్థులకు పరీక్షలు పెట్టకుండానే పాస్ చేయడం జరిగింది. పరీక్షలు పెట్టినా దాదాపు అన్ని రాష్ట్రాల్లో 10, 12 తరగతుల్లో 90 శాతం కన్న అధికంగా పాస్ కావడం జరుగుతోంది. దేశంలో ఉన్నత విద్య పొందిన యువత దాదాపు 37.4 మిలియన్లు ఉండగా, ప్రతి ఏట 1.5 లక్షల విద్యార్థులు యంబిబియస్ పట్టాలను పొందుతున్నారు. యంబిబియస్ పూర్తి చేసిన యువతలో కొద్ది మంది పీజీ కోర్సుల్లో, కొద్ది మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఎక్కువ మంది వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తక్కువ వేతనానికి పని చేస్తున్నారు. ప్రతి ఏట 1.5 మిలియన్ల యువత ఇంజనీరింగ్ పూర్తి చేస్తుండగా అందులో దాదాపు 33 శాతం ఇంజనీర్లు నిరుద్యోగులుగా నీరస పడుతున్నారు. ఇటీవల ఓ అంతర్జాతీయ సంస్థ వివరాల ప్రకారం రానున్న రోజుల్లో యువ భారత్‌లో నిరుద్యోగ సంక్షోభం రానుందని కూడా హెచ్చరించింది.

కంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బోర్డులు నాణ్యమైన విద్యను అందించడంలో విఫలం అవుతునే ఉన్నాయి. విద్యకు, ఉద్యోగాలకు సంబంధం లేకుండా పోయింది. విద్యలో నాణ్యత లోపంతో పాటు నైపుణ్యం కరువవడంతో నిరుద్యోగాలు కోట్లలో చేరుతున్నాయి. ఉద్యోగ సాధన, ఉద్యోగంలో నిలదొక్కుకునే సాంకేతిక నైపుణ్యాలు కరువై యువత నిరుత్సాహ సంద్రంలో ఊపిరాడకుండా మునిగి పోతున్నారు. అసంబద్ధ పారిశ్రామిక ప్రగతి, నిరంతర వలసలు ఉద్యోగాల కల్పనలో విఫలం అవుతున్నాయి. అనుభవ యువత కావాలని పరిశ్రమలు, ఉద్యోగం కల్పించని యెడల అనుభవం ఎలా వస్తుందని యువత వారి వారి వాదనలు చేస్తున్నారు. నిరుద్యోగ యువత నిరాశలో పడితే, దేశంలో సామాజిక అశాంతి విషమె?క్కలు మొలవడం ప్రారంభమవుతుంది.

యువభారతంలో యువశక్తి నైపుణ్య నిధిగా మారితే పారిశ్రామిక రంగం దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతుందనేది వాస్తవం. మేధో వలసతో భారతీయ యువత విదేశాల్లో కూడా రాణించడం, స్థిరపడడం చూస్తున్నాం. 2030 నాటికి కనీసం 90 మిలియన్ల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వాలు పథక రచనలు చేయాల్సి ఉంటుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక మిలియన్ ఖాళీ ఉద్యోగాలను 2023 నాటికి నింపనుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథం ద్వారా యువతను అగ్నివీరులుగా రక్షణశాఖలో తీసుకోవాలనే నిర్ణయానికి కొంత వ్యతిరేకత కనిపించినా కొద్ది రోజుల్లోనే రికార్డు స్థాయిలో దరాఖాస్తులు చేసుకున్నారు. ప్రైవేట్ రంగంలో ఊబర్/ఓలా డ్రైవర్స్, జూమోటో/అమెజాన్/ఫ్లిప్‌కార్ట్ డెలివరీ వర్కర్స్ లాంటి ఈ-కామర్స్‌ల ద్వారా పలురకాల తక్కువ వేతన ఉద్యోగాలు కల్పించబడి గిగ్ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్నాయి. నీతి ఆయోగ్ అంచనాల ప్రకారం 2029-30 నాటికి 23.5 మిలియన్ల గిగ్ వర్కర్స్ ఉద్యోగాలు పొందనున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు ఉద్యోగ ప్రకటనలు చేయడం జరిగినా భర్తీ ప్రక్రియ పూర్తి చేయడానికి కావలసిన సత్వర చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయి. దేశ ఉత్పత్తిరంగం, మౌళిక వసతుల కల్పన, అవినీతి రహిత వ్యవస్థలు, విదేశీ నిధుల ఆకర్షణ, ఉన్న ఖాళీలను గుర్తించడం లాంటివని సత్వర అవసరంగా గుర్తించాలి. యువత అత్యధికంగా ఉన్న యువభారతం ప్రపంచ దేశాలకు దీపస్తంభం కావాలి, పట్టాలు కలిగిన యువశక్తికి పట్టాభిషేకం చేయాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

క్యాసినోకి వెళ్తా.. పేకాట ఆడుతా.. కానీ ప్రవీణ్‌తో కాదు - బాలినేని

అమరావతి, జులై 29: గత రెండు రోజులుగా చికోటి ప్రవీణ్ పేరు ఎక్కువగా వినిపిస్తున్న విషయం విధితమే. అయితే చికోటి ప్రవీణ్ లిస్టులో చాలా మంది ప్రముఖులు, రాజకీయ నాయకుల పేర్లున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఏపీకి చెందిన వైసీపీ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి క్యాసినో వ్యవహారంపై స్పందించారు. మాజీ మంత్రిపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. తాను అప్పుడప్పుడూ క్యాసినోకి వెళ్తుంటానని, పేకాట ఆడుతానని తెలిపారు. అయితే చీకోటి ప్రవీణ్‌తో కానీ.. హవాలాతో కానీ ఎలాంటి సంబంధం లేదని ఆయన వెల్లడించారు. తనపై వస్తున్న ప్రచారం అవాస్తవాలని తెలిపారు. తనపై బురద చల్లే ప్రయత్నాలు చేయవద్దని కోరారు.

జాతీయ గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థకు మరియు యునైటెడ్ కింగ్ డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ (యుఒఆర్)కు మధ్య సంతకాలు

న్యూఢిల్లీ, జులై 29: అభివృద్ధి చెందుతున్న దేశాల లో వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి రంగం లో సహకారాని కి జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్ డి ఎ పిఆర్) కు మరియు యునైటెడ్ కింగ్ డమ్ (యుకె)కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ (యుఒఆర్)కు మధ్య ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) పై సంతకాలైన సంగతి ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం దృష్టి కి తీసుకురావడమైంది. ఈ ఎమ్ఒయు పై 2022వ సంవత్సరం మార్చి నెల లో సంతకాలు జరిగాయి.

ఈ ఎమ్ఒయు ఎన్ఆర్ డిపిఆర్ ఫేకల్టీ కి వారి జ్ఞానాన్ని సంపాదించుకోవడం లోను, జ్ఞానాన్ని విస్తరించుకోవడం లోను, వ్యవసాయం, పోషణ విజ్ఞానం మరియు గ్రామీణాభివృద్ధి లలో ఓ అంతర్జాతీయ స్థాయి వృత్తి కుశలత కలిగినటువంటి నెట్ వర్క్ ను అభివృద్ధి పరచడం లోను సహాయకారి కానుంది.

రెండు సంస్థలు కలిసికట్టుగా కృషి చేయడం ద్వారా వ్యావసాయిక అర్థ శాస్త్రం లో, గ్రామీణ అభివృద్ధి లో, జీవనోపాధి మార్గాల లో మరియు పోషణ విజ్ఞానం సంబంధి అధ్యయనాల లోను చెప్పుకోదగిన స్థాయి లో పరిశోధన పరమైన ప్రావీణ్యాన్ని జోడించగలుగుతాయి. అంతర్ విభాగాల వారీ పరిశోధన మెరుగుదల కు, సామర్థ్యాల పెంపుదల కు ఈ విధమైన పరిశోధన పరమైన ప్రావీణ్యం అవసరం.

అల్పాదాయ దేశాలు మరియు మధ్యాదాయ దేశాల లో వ్యవసాయ సంబంధిత జీవనోపాధి పరం గా పరిశోధనల ను నిర్వహించడం లో శక్తి రంగ వ్యయాన్ని నిర్ధారించడం, ధరించదగినటువంటి ఏక్సెలరోమెట్రిక్ సాధనాలు, ఇంకా సెన్సర్ ఆధారితం గా పని చేసే ఉపకరణాల సాయం తో పోషణ సంబంధి అంచనాల ను మెరుగు పరచడం వంటి గ్రామీణ అభివృద్ధి రంగం లోని వివిధ పరిశోధన కార్యకలాపాల నిర్వహణ లో యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ తో కలసి ఎన్ఐఆర్ డిపిఆర్ పని చేస్తున్నది. అంతేకాకుండా మహిళలు మరియు శిశువుల సంబంధిత అభివృద్ధి రంగం లో కూడా ఎన్ఐఆర్ డిపిఆర్ పాటుపడుతోంది.

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయగానసభ
సంయుక్త ఆధ్వర్యంలో

జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్
డా॥ సి. నారాయణ రెడ్డిగారి
91వ జయంతి సందర్భంగా

చారిత్రక నవలా చక్రవర్తి
ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌గారికి
సినారె-సాహితీ
పురస్కారం-బహూకరణ

శనివారం 30-07-2022 సా॥ 6 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక,
శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి

ముఖ్యఅతిథి : జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి, పూర్వ ప్రధాన న్యాయమూర్తి, పాట్నా హైకోర్టు
సభాధ్యక్షులు : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ కళా జనార్దనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
గౌరవ అతిథి : డా॥ అక్కిరాజు సుందర రామ కృష్ణ, ప్రముఖ రంగస్థ, సినీ నటులు
ఆత్మీయ అతిథులు : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం
డా॥వి. భాస్కర్ రాజు, ఎం.ఎస్. ఆర్తోపెడిక్ సర్జన్, 'ధర్మమార్గం' టి.వి. ఛానల్ అధిపతి

సా॥ 7-30 గంటల నుండి
సినీ విజ్ఞానవిశారద శ్రీ ఎస్.వి. రామారావు రూపొందించిన
'సాహితీ సవ్యసాచి సినారె' లఘు చిత్రం ప్రదర్శన

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐపిఎస్. (ఆ) అధ్యక్షులు, కిన్నెర
మద్దాళి రఘురామ్ కార్యదర్శి, కిన్నెర
కళాశారద కార్యదర్శి, శ్రీ త్యాగరాయగానసభ

ఓటర్ల జాబితాలో చేరడానికి యువతకు మరిన్ని అవకాశాలు

న్యూఢిల్లీ, జులై 29: 17 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న యువకులు ఇప్పుడు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడానికి ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చు సంవత్సరం లో జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండాలన్న నిబంధన కోసం వేచి ఉండాల్సిన అవసరం ఇక లేదు

ప్ర ధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్ ఎన్నికల కమిషనర్ శ్రీ అనూప్ చంద్ర పాండే నేతృత్వంలోని భారత ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాల సిఇఒలు/ఈఆర్ వోలు/ఏఈఆర్ వోల ను ఈ మేరకు సాంకేతిక ఆధారిత పరిష్కారాల ను రూపొందించాలని ఆదేశించింది.

జనవరి 1వ తేదీనే కాకుండా ఏప్రిల్ 01, జూలై 01, అక్టోబర్ 01 తేదీలకు సంబంధించి తమ అడ్వాన్స్ దరఖాస్తులు దాఖలు చేయడానికి యువతకు వీలు కల్పించే విధంగా సాంకేతిక ఆధారిత ప రిష్కారాల ను రూపొందించాలని అన్ని రాష్ట్రాల సిఇఒలు/ఈఆర్ వోలు/ఏఈ

ఆర్ వోల ను ఈసీఐ ఆదేశించింది. ఇక నుంచి, ప్రతి త్రైమాసికానికి ఓటరు జాబితా ను నవీకరిస్తారు. అర్హత కలిగిన యువకులు 18 సంవత్సరాల అర్హత వయస్సును చేరుకున్న సంవత్సరం తదుపరి త్రైమాసికంలో నమోదు చేసుకోవచ్చు. రిజిస్టర్ చేసుకున్న తరువాత, అతడు/ఆమెకు ఎలక్ట్రోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు (ఎపిక్) జారీ అవుతుంది. 2023 ఏప్రిల్ 1, జూలై 1, 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన ఏ పౌరుడైనా ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ తేదీ నుంచి ఓటరుగా నమోదు కోసం ముందస్తు దరఖాస్తును సమర్పించవచ్చు.

ఆర్పీ యాక్ట్ 1950 సెక్షన్ 14(బి)లోని చట్టపరమైన సవరణలు, 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనల్లో సవరణలకు అనుగుణంగా అసెంబ్లీ/పార్లమెంటరీ నియోజక వర్గం ఓటర్ల జాబితా తయారీ/సవరణకు అవసరమైన మార్పులను తీసుకువచ్చే ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది.

ఇసిఐ సిఫారసుల మేరకు, న్యాయ మంత్రిత్వ శాఖ ఇటీవల యువత ఓటరు నమోదు కు జనవరి 01, ఏప్రిల్ 01, జూలై 01 ,అక్టోబర్ 01 వ తేదీలను అర్హత తేదిలుగా పరిగణిస్తూ ఆర్పి చట్టాన్ని సవరించిన విషయం తెలిసిందే. జనవరి 1, 01 మరియు అక్టోబర్ 01 వ తేదీలను కల్పించింది. అంతకుముందు వరకు జనవరి ఒకటి మాత్రమే 18 సంవత్సరాల యువత ఓటరు నమోదుకు అర్హత తేదీ గా ఉండేది.

ప్రస్తుత విధానం ప్రకారం, రాబోయే ఏడాది జనవరి 1వ తేదీని పరిగణనలోకి తీసుకుని ఓటర్ల జాబితాల సవరణ సాధారణంగా అన్ని రాష్ట్రాలు/యూటీలలో (సాధారణంగా ఏడాది చివరి త్రైమాసికంలో) ప్రతి సంవత్సరం చివరి భాగంలో అర్హత తేదీగా జరుగుతుంది. తద్వారా ఓటర్ల జాబితాల తుది ప్రచురణ వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో జరుగుతుంది. అంటే జనవరి 1వ తేదీ తర్వాత 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీయువకులు నమోదు కోసం వచ్చే ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్ కోసం వేచి ఉండాల్సి వస్తోంది. అలాంటి వారు ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్నికలలో పాల్గొనలేకపోతున్నారు.

రిజిస్ట్రేషన్ ఫారాలను మరింత యూజర్ ఫ్రెండ్లీగా సరళంగా కూడా ఎన్నికల సంఘం చేసింది. కొత్తగా సవరించిన ఫారాలు 2022 ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయి. 2022 ఆగస్టు 1వ తేదీ లోపు స్వీకరించిన పాత ఫారాల్లోని అన్ని అప్లికేషన్లు (క్లెయింలు ,అభ్యంతరాలు) ను కూడా ప్రాసెస్ చేసి పరిష్కరిస్తారు. అటువంటి సందర్భాల్లో, కొత్త ఫారాల్లో దరఖాస్తు చేయాల్సిన అవసరం ఉండదు.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల్లో అర్హత తేదీగా 01.01.2023ని సూచిస్తూ వార్షిక సమ్మరీ సవరణ కు కమిషన్ ఆదేశించింది. కమిషన్ ప్రస్తుత సూచనలు, మార్గదర్శకాలు, ఎలక్ట్రోరల్ రోల్, 2016పై మాన్యువల్ ,పోలింగ్ స్టేషన్లపై మాన్యువల్, 2020కి అనుగుణంగా అన్ని ముందస్తు సవరణ కార్యకలాపాలను చేపడతారు. జాతీయ ఓటర్ల దినోత్సవం (ప్రతి సంవత్సరం జనవరి 25) కంటే ముందే ఓటర్ల జాబితాలు ప్రచురించబడే విధంగా పునఃసమీక్ష, ముందస్తు సవరణ కార్యకలాపాలు జరుగుతాయి, తద్వారా కొత్త ఓటర్లకు ముఖ్యంగా యువ ఓటర్లకు (18-19 సంవత్సరాలు) జాతీయ ఓటర్ల దినోత్సవం (ఎన్విడి)రోజున ఉత్సవ పద్ధతి లో ఓటరు కార్డులను పంపిణీ చేయవచ్చు.

పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణ/రీ అరేంజ్ మెంట్; డెమోగ్రాఫిక్ పరంగా/ఫోటో సారూప్య ఎంట్రీల వ్యత్యాసాలను తొలగించడం; అర్హత తేదీగా 01.10.2022కు రిఫరెన్స్ గా సప్లిమెంట్ లు, ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ తయారు చేయడం

ప్రీ రివిజన్ యాక్టివిటీస్ లో భాగం. ప్రస్తుత విడత ప్రీ-రివిజన్ కార్యకలాపాల సమయంలో ఎలక్ట్రోరల్ రోల్ , ఇ పి ఐ సి లలో వ్యత్యాసాల నుండి డిఎన్ఇలు/పిఎస్ఇలను 100% తొలగించేలా అన్ని చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశించింది.

నవంబర్‌లో ప్రారంభం కానున్న రివిజన్ కార్యకలాపాల్లో ఏకీకృత ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన తర్వాత స్వీకరించిన క్లెయిమ్‌లు , అభ్యంతరాల తొలగింపు ఉంటుంది. ప్రత్యేక సమ్మరీ రివిజన్ కింద, డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్‌లో క్లెయిమ్‌లు అభ్యంతరాలను దాఖలు చేయడానికి ఒక నెల వ్యవధి అందుబాటులో ఉంటుంది. వారాంతాల్లో సిఈవోల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడతాయి, వీటి తేదీ వివరాలను సంబంధిత సి ఇ ఓ ల ద్వారా అందిస్తారు. తుది ఓటర్ల జాబితా 2023 జనవరి 5న ప్రచురితమవుతుంది.

వార్షిక సమ్మరీ రివిజన్ లో భాగంగా, పోలింగ్ స్టేషన్, 2020 మాన్యువల్లో ఉన్న సూచనలకు అనుగుణంగా ఓటర్ల జాబితాల ముసాయిదా ప్రచురణకు ముందు. 1500 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం హేతుబద్ధీకరించాలి / సవరించాలి, సాధ్యమైనంత వరకు పక్క ప్రక్కనే ఉన్న పోలింగ్ కేంద్రాలకు విభాగాలను హేతుబద్ధీకరించిన తరువాత మాత్రమే ఒక కొత్త పోలింగ్ స్టేషన్ సృష్టించబడుతుంది. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ఇతర లక్ష్యాలు కుటుంబ సభ్యులు , పొరుగువారిని ఒక విభాగంలో సమూహం చేయడం.

ఓటర్ల జాబితా డేటాతో ఆధార్ సంఖ్యను అనుసంధానించడానికి, ఓటర్ల ఆధార్ వివరాలను పొందడానికి సవరించిన రిజిస్ట్రేషన్ ఫారాల్లో ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఉన్న ఓటర్ల ఆధార్ సంఖ్యను సేకరించడానికి కొత్త ఫారం - 6 బి ని కూడా ప్రవేశపెట్టారు.

కాగా, ఓటరు జాబితాలో పేరును చేర్చడానికి ఎటువంటి దరఖాస్తును తిరస్కరించరాదు ఆధార్ నెంబర్ సమర్పించడానికి లేదా తెలియజేయని వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదు.

దరఖాస్తుదారుల ఆధార్ నంబర్‌ను నిర్వహించేటప్పుడు, ఆధార్ (ఆర్థిక మరియు ఇతర రాయితీలు, ప్రయోజనాలు మరియు సేవలను లక్ష్యంగా చేసుకున్న డెలివరీ) చట్టం, 2016లోని సెక్షన్ 37లోని నిబంధన కు తప్పనిసరిగా కట్టుబడి ఉండాలని నొక్కి చెప్పబడింది. ఎట్టి పరిస్థితుల్లోనూ అది బహిర్గతం కాకూడదు. బహిరంగ ప్రదర్శన కోసం ఓటర్ల సమాచారాన్ని ఉంచాల్సిన అవసరం ఉంటే, ఆధార్ వివరాలను తొలగించాలి లేదా మరుగు పరచాలి..

ప్రస్తుతం ఉన్న ఓటర్ల ఆధార్ నెంబరు సేకరణ కోసం 01.8.22 నుంచి నిర్ణీత కాల వ్యవధి డ్రైవ్ మొదలవుతుంది. ఆధార్ నంఖ్యను సమర్పించడం పూర్తిగా స్వచ్ఛందం. ఓటర్ల కు స్థిరమైన గుర్తింపును కల్పించడం , ఓటర్ల జాబితాలోని ఎంట్రీల ధృవీకరణ ఈ కార్యక్రమం లక్ష్యం.

ఓటర్ల జాబితా నుంచి రిపీట్/మల్టిపుల్ ఎంట్రీల తొలగింపు

రిపీట్/మల్టిపుల్ ఎంట్రీల తొలగింపు నకు సమగ్ర ప్రక్రియను నిర్దేశించారు. వ్యక్తిగత పౌరులు, రాజకీయ పార్టీల బిఎల్ ఎలు లేదా ఆర్ దబ్ల్యు ఏ ద్వారా నివేదించబడ్డ పునరావృత/బహుళ ఎంట్రీల్లో, ప్రతి కేసులో ఫీల్డ్ వెరిఫికేషన్ తప్పనిసరిగా జరుగుతుంది. అతడు/ఆమె సాధారణంగా నివసిస్తున్నట్లుగా కనుగొన బడని ప్రదేశంలో మాత్రమే ఓటరు పేరు ను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారు.

సమగ్రమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ల జాబితా కోసం క్షేత్ర స్థాయి / సూపర్ తనిఖీ వ్యవస్థ

ఓటర్ల జాబితా సమగ్రతను మెరుగుపరచడానికి, బూత్ స్థాయి అధికారులచే క్షేత్ర ధృవీకరణ అవసరాన్ని ఎన్నికల సంఘం నొక్కి చెప్పింది. సూపర్ వైజర్ లు, ఈఆర్ వోలు ,ఏఈఆర్ వోలు వంటి వివిధ స్థాయిల ఎన్నికల అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా చేసే పనులపై కచ్చితమైన జవాబుదారీతనాన్ని అమలు చేయడం కోసం పర్యవేక్షణ , తనిఖీ లకు ఒక యంత్రాంగం ఉంది. అదేవిధంగా, డీఈవోలు, రోల్ అబ్జర్వర్లు , సిఇఒలు కూడా క్లెయింలు ,అభ్యంతరాలపై తుది నిర్ణయం తీసుకోవడానికి ముందు ఈఆర్వోలు చేసిన పనిని తనిఖీ చేస్తారు. అంతేకాకుండా, ఈసిఐ, ఓ/ఓ సిఇఒల నుండి అధికారులు కూడా తదుపరి యాదృచ్ఛిక తనిఖీలకు, పర్యవేక్షించడానికి నియమించబడతారు.

భాగస్వామ్య ప్రక్రియ: బి ఎల్ ఎల పాత్ర

రాజకీయ పార్టీల భాగస్వామ్యాన్ని మరింత నిర్ధారించడానికి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎలు) ఒక బిఎల్ఎ ఒక సమయంలో / ఒక రోజులో బిఎల్ఓకు 10 కంటే ఎక్కువ ఫారాలను సమర్పించరాదనే షరతుకు లోబడి.

పెద్ద మొత్తంలో దరఖాస్తులను దాఖలు చేయడానికి కమిషన్ అనుమతించింది, క్లెయింలు ,అభ్యంతరాలను దాఖలు చేసే మొత్తం కాలంలో బిఎల్ఎ 30 కంటే ఎక్కువ అప్లికేషన్ లు/ఫారాలను ఫైల్ చేసినట్లయితే, అప్పుడు క్రాస్ వెరిఫికేషన్ ని ఇ ఆర్ ఓ/ ఏ ఇ ఆర్ ఓ స్వయంగా చేయాలి. తదుపరి, దరఖాస్తు ఫారాల వివరాలను తాను వ్యక్తిగతంగా తనిఖీ చేశానని ,అవి సరైనవని సంతృప్తి చెందినట్లు డిక్లరేషన్ తో బిఎల్ఎ అప్లికేషన్ ఫారాల జాబితాను కూడా సబ్మిట్ చేయాలి

ఫ్లైఓవర్‌పై నుంచి కిందికి పడిన బస్సు- మహిళ మృతి-ఐదుగురి పరిస్థితి విషమం

ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో శుక్రవారం బస్సు ఫ్లైఓవర్‌పై నుంచి కిందపడటంతో ఒక మహిళ మృతి చెందింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. అలీగఢ్ పోలీసు సూపరింటెండెంట్ కుల్దీప్ సింగ్ గునవత్ మీడియాతో మాట్లాడుతూ..ఫరూఖాబాద్‌కు వెళ్లే బస్సు ఫ్లైఓవర్ నుండి పడిపోయినట్లు మాకు సమాచారం అందింది. బస్సులో దాదాపు 30-40 మంది ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. వీరిలో 25 మంది జిల్లా ఆసుపత్రిలో చేరారు. ఈ ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం అలీగఢ్‌లోని రోరావర్ ప్రాంతంలో ఢిల్లీ-కాన్పూర్-అలీగఢ్ జాతీయ రహదారిపై జరిగింది. బస్సు అతివేగంతో అదుపుతప్పి ఫ్లైఓవర్ పై నుంచి కిందపడింది. బస్సు కింద పడిన వెంటనే చక్రాలు ఎగిరిపోవడంతో ప్రయాణికులే కేకలు వేశారు. బాటసారులు బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ప్రయాణికులను అలీఘర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ .. జిల్లా ఆసుపత్రికి తరలించారు. . గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

భారతదేశంలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫిఫా) అండర్ 17 ఉమెన్స్ వరల్డ్ కప్ 2022

న్యూఢిల్లీ, జులై 29: ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫిఫా) అండర్ 17 ఉమెన్స్ వరల్డ్ కప్ 2022 భారతదేశంలో నిర్వహించడాని అవసరమైన గ్యారెంటీలపై సంతకం చేయడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ భేటీ ఆమోదం తెలిపింది.

ఫిఫా అండర్-17 మహిళల ప్రపంచ కప్ 2022 అక్టోబర్ 11 నుండి 30 వరకూ భారతదేశంలో నిర్వహించబడుతోంది.

ద్వైవార్షిక యూత్ టోర్నమెంట్ ఏడవ ఎడిషన్ భారతదేశం హోస్ట్ చేస్తున్న మొట్టమొదటి ఫిఫా మహిళల టోర్నమెంట్ అవుతుంది. ఫిఫా అండర్-17 పురుషుల ప్రపంచ కప్ 2017 నుండి సానుకూల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ యువ మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు గౌరవనీయమైన ట్రోఫీని అందుకోవడంలో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్న నేపథ్యంలో దేశం మహిళల ఫుట్‌బాల్ నిర్వహించే క్షణం కోసం సిద్ధమవుతోంది.

ఫీల్డ్ ఆఫ్ ప్లే మెయింటెనెన్స్, స్టేడియం పవర్, ఎనర్జీ ఉ కేబులింగ్, స్టేడియం ఉ ట్రైనింగ్ సైట్ బ్రాండింగ్ మొదలైన వాటి కోసం ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్)కి ఆర్థిక వ్యయం రూ. 10 కోట్ల సహాయం జాతీయ క్రీడా సమాఖ్యలకు (ఎన్ఎస్ఎఫ్ఎస్) సహాయ పథకానికి బడ్జెట్ కేటాయింపు నుండి అందించబడుతుంది.

ఫిఫా అండర్-17 మహిళల ప్రపంచ కప్ 2022 భారతదేశంలో మహిళల ఫుట్‌బాల్‌ను బలోపేతం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది.

ఫిఫా అండర్ 17 పురుషుల ప్రపంచ కప్ 2017 నుండి సానుకూల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ యువ మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు గౌరవనీయమైన ట్రోఫీని అందుకోవడానికి తమ నైపుణ్యాలను ప్రదర్శించిన నేపథ్యంలో మహిళల ఫుట్‌బాల్‌ను నిర్వహించే ముఖ్

కేరళలో భారీ వర్షపాత నమోదు కనిపిస్తోందని పేర్కొన్న ప్రభుత్వం

న్యూఢిల్లీ, జులై 29: కేరళలో భారీ వర్షపాత సంఘటనలు పెరుగుతున్న ధోరణిని కనబరుస్తున్నట్లు ప్రభుత్వం ఈరోజు తెలిపింది. నైరుతి రుతు పవనాల సీజన్ (జూన్ నుండి సెప్టెంబర్ వరకు) 2001- 2021 కాలానికి సంబంధించిన సమాచారం మేరకు కేరళ రాష్ట్రంలో భారీ వర్షపాతం కార్యకలాపాలు పెరుగుతున్నాయని.. రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర శాస్త్ర మరియు సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఎర్త్ సైన్సెస్ శాఖ సహాయ మంత్రి, ప్రధాన మంత్రి కార్యాలయ శాఖ సహాయ మంత్రి, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో వర్షాకాలంలో భారీ వర్షపాతం (64.4 కంటే ఎక్కువ మరియు 115.5 మిమీ కంటే తక్కువ), అతి భారీ వర్షపాతం (115.5 కంటే ఎక్కువ మరియు 204.4 మిమీ కంటే తక్కువ), అత్యంత భారీ వర్షపాతం (204.4 మిమీ కంటే ఎక్కువ) మరియు భారీ వర్షపాతం అంతకంటే ఎక్కువ నైరుతి సమయంలో కురిసిన సంఘటనల సంఖ్య పెరుగుతున్నట్లుగా ఆయన వివరించారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కేరళ రాష్ట్ర పరిధిలో స్వయంచాలక వాతావరణ కేంద్రాల నెట్‌వర్క్‌ను పెంచాలని యోచిస్తోంది. బీఐఎస్-1994 ప్రమాణాల ప్రకారం, కేరళలో 115 వాతావరణ స్టేషన్లు ఉండాలి. ఐఎండీ కేరళలో 100 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్ (ఏడబ్ల్యుఎస్) కోసం ప్లాన్ చేసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ఇటీవలే 77 ఏడబ్ల్యుఎస్‌లను ఇన్‌స్టాల్ చేసింది మరియు మిగిలిన 23 ఏడబ్ల్యుఎస్‌ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. దీనికి తోడు కేరళలో అదనంగా 15 ఏడబ్ల్యుఎస్ స్టేషన్లు ఉన్నాయి, తద్వారా కేరళకు మొత్తం 92 ఆటోమేటిక్ వాతావరణ స్టేషన్లు అందుబాటులో ఉన్నట్టయింది. ఇవి కాకుండా ఈ రాష్ట్రంలో 10 ఆధునికీకరించిన స్వయంచలితంగా వర్షపాతాన్ని కొలిచే స్టేషన్‌లు కూడా ఉన్నాయి. ఐఎండీ ఇప్పటికే కేరళ కోసం మంజూరు చేయబడిన స్వయంచాలక వాతావరణ స్టేషన్ల సంస్థాపన కార్యక్రమాన్ని వేగవంతం చేసింది.

పొలంలో త్రాచుపాము కలకలం.. నలుగురు కూలీలకు కాటు..

మహబూబాబాద్, జులై 29 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లాలో ఓ త్రాచుపాము నలుగురు మహిళా కూలీలను కాటేసింది. ఏకకాలంలో నలుగురిని కాటేయడంతో తోటి కూలీలు గమనించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ నలుగురు మహిళా కూలీలు చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లాలోని వావిలాల గ్రామం కస్నాతండకు చెందిన వ్యవసాయ కూలీలు వరి నాట్లు వేయడానికి వెళ్లారు. పొలంలో నాట్లు వేస్తున్న క్రమంలో ఒక్కసారిగా సుమారు పది అడుగుల పొడవు ఉన్న త్రాచు పాము ఏక కాలంలో నలుగురు మహిళలకు కాటు వేసింది. దీంతో ఆ మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం నలుగురు మహిళలు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు.

అర్హులందరికీ డబుల్ ఇళ్లు అందిస్తాం : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జులై 29: త్వరలోనే డబుల్ ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని రాయపర్తి మండలం ఊకల్ గ్రామం ఎస్సీ కాలనీలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దాదాపు అన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తున్నాం. కొన్ని చోట్ల భూములు అందుబాటులో లేకపోవడం వల్ల సాధ్యం కాలేదన్నారు. మరికొన్ని చోట్ల దొరికిన భూముల్లో ఆలస్యంగా మొదలు పెడుతున్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ పేద ప్రజల ఆత్మగౌరవం పెరిగే విధంగా డబుల్ ఇండ్లు నిర్మిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు.

టీటీడీకి చెందిన ప్రతి ఆస్తిని ఉపయోగంలోకి తేవాలి : టీటీడీ జేఈవో

తిరుపతి, జులై 29: టీటీడీకి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి ఆస్తిని ఉపయోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జేఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో ఎస్టేట్ శాఖకు చెందిన ప్రాపర్టీ , రెవెన్యూ , కళ్యాణమండపాల విభాగాల ఏఈవోలు ,సూపరింటెండెంట్లు , కేస్ వర్కర్లతో సమీక్షా నిర్వహించారు.

ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ టీటీడీ స్థిరాస్తులకు సంబంధించిన ముసాయిదా శ్వేత పత్రాన్ని 2020 లో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు . ఇందులోని ప్రతి ఆస్తినిఎస్టేట్ విభాగం ప్రత్యేకాధికారి నేతృత్వంలోని బృందాలు స్వయంగా పరిశీలించి అవి నిరుపయోగంగా ఉన్నాయా? ఆక్రమణలకు గురయ్యాయా? లీజులో ఉన్నాయా అనే పూర్తి వివరాలతో తుది నోటిఫికేషన్ ప్రకటించడానికి నివేదిక సిద్ధం చేయాలన్నారు.

ఇందుకోసం తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు వేగంగా తమ పని పూర్తి చేయాలని ఆదేశించారు. లీజుకు ఇచ్చిన కల్యాణ మండపాల నిర్వహణపై టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని ఆదేశించారు.

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో..టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

మహబూబాబాద్, జులై 29 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ : టీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా తొర్రూరు మండలం చీకటాయ పాలెం గ్రామానికి చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సల్పుగొండ ముత్తయ్య, వెంకట నర్సు, తండా యాకయ్య తదితరులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో 11వ వ్యవసాయ గణన ప్రక్రియ ప్రారంభం!

న్యూఢిల్లీ, జులై 29: దేశవ్యాప్తంగా పదకొండవ వ్యవసాయ గణన (2021-22)ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా తోమర్ మాట్లాడుతూ, భారత దేశం వంటి సువిశాలమైన, వ్యావసాయక దేశంలో వ్యవసాయ గణన ప్రక్రియ భారీ ప్రయోజనాలను అందించగలదని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయక త్వంలో రైతుల ఆదాయాన్ని పెంపొందించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించినట్టు తోమర్ తెలిపారు. దీనికి తోడుగా రైతుల జీవన ప్రమాణాలను మార్చివేసి, సాధాకారత లక్ష్యంగా చిన్న చిన్న రైతులను సంఘటితరం చేయాల్సిన అవసరం ఉందని, గిట్టుబాటు కలిగించే పంటలవైపుగా వారి దృష్టిని మళ్లించి, పంటల్లో ప్రపంచ ప్రమాణాలకు దీటైన నాణ్యతను సాధించేలా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని నరేంద్ర సింగ్ తోమర్ అన్నారు.

వ్యవసాయ గణన ప్రక్రియ మొదలైన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్దిష్టమైన చర్యలతో వ్యవసాయ రంగం సరైన ఫలితాలను అందిస్తోందని, డిజిటల్ వ్యవసాయం దిశగా దేశం వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. గణన ప్రక్రియలో కంప్యూటర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవలసిన తరణం ఇదేనని అన్నారు. వ్యవసాయ గణన ప్రక్రియ గురించి విశాలదృక్పథంతో ఆలోచించాలన్నారు. పంటల ప్రణాళికా రచనకు కూడా ఇది దోహదపడుతుందని, తద్వారా దేశం తగిన ప్రయోజనాలను అందుకుంటుందని అన్నారు. ఈ ప్రక్రియను పూర్తి అంకిత భావంతో ముందుకు తీసుకెళ్లవలసిందిగా కేంద్ర శాఖలను, రాష్ట్ర ప్రభుత్వాలను, సంబంధిత సంస్థలను కేంద్రమంత్రి తోమర్ కోరారు.

ఈ సందర్భంగా వ్యవసాయ గణనపై మార్గదర్శకసూత్రాలతో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వినియోగంకోసం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను కేంద్రమంత్రి తోమర్ ఆవిష్కరించారు. డాటా కలెక్షన్ పోర్టల్‌ను, యాప్‌ను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే, వ్యవసాయ శాఖ కార్యదర్శి కైలాస్ చౌధరి, అదనపు కార్యదర్శి మనోజ్ ఆహూజా, ఆర్థిక వ్యవహారాల సలహాదారు సంజీవ్ కుమార్, వివిధ రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

వ్యవసాయ గణన అనే ప్రక్రియను ప్రతి ఐదేళ్లకు ఒకసారి దేశంలో నిర్వహిస్తారు. కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తి విసిరిన సవాళ్ల కారణంగా కొంత జాప్యం తర్వాత ఈ ప్రక్రియ ఇపుడు ప్రారంభమైంది. వ్యవసాయ గణనకు సంబంధించిన క్షేత్రస్థాయి పనులు ఆగస్టులో మొదలవుతాయి. సూక్ష్మస్థాయిలో అమలుజరిపే వ్యవసాయ ప్రమాణాల సమాచారాన్ని సేకరించేందుకు వ్యవసాయ గణన ప్రక్రియను ఒక ప్రధాన వనరుగా భావిస్తున్నారు. వ్యవసాయ భూమకమతాల సంఖ్య, వాటి పరిమాణం, తరగతులవారీ వర్గీకరణ, భూమి వినియోగం, కౌలు సాగు, పంటల తీరు తదితర అంశాలపై సమాచారాన్ని సేకరించేందుకు ఇది దోహదపడుతుంది. ఈ సారి తొలిసారిగా వ్యవసాయ గణన సమాచారాన్ని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌ల ద్వారా సేకరిస్తున్నారు. అందువల్ల సకాలంలో సమాచారం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దేశంలోని చాలా వరకు రాష్ట్రాలు ఇప్పటికే తమ భూమి రికార్డుల, సర్వేల వివరాలను డిజిటల్ పరిజ్ఞానంలో నిక్షిప్తం చేశాయి. వ్యవసాయ గణన ప్రక్రియ సమాచార సేకరణను మరింత వేగవంతం చేసేందుకు ఇది దోహదపడుతుంది. డిజిటల్ పరిజ్ఞానంలోని భూమి రికార్డుల వినియోగం, డాటా సేకరణకోసం మొబైల్ యాప్‌ల వాడకం కారణంగా దేశవ్యాప్తంగా సాగులో ఉన్న భూమి వివరాలతో ఒక డేటాబేస్‌ను ఏర్పాటు చేయడానికి వీలు కలుగుతుంది.

వ్యవసాయ గణనకు సంబంధించిన సాంకేతిక సదస్సులో వ్యవసాయ గణన ప్రక్రియ అమలు పద్ధతులను, వెబ్ పోర్టల్‌ను, మొబైల్ యాప్‌ను ప్రదర్శించారు. ఇక భూమి టైటిల్ రికార్డులు, సర్వే నివేదికలు స్మార్ట్ ఫోన్, ట్యాబ్‌ల వినియోగంతో మొబైల్ యాప్, సాఫ్ట్‌వేర్ ద్వారా డేటాను సేకరించడం, మొదటి దశలో భూమి రికార్డులలేని వివిధ రాష్ట్రాల్లోని గ్రామాలను నమోదు చేయడం, ప్రక్రియ ప్రగతిపై వాస్తవ పరిస్థితిని పర్యవేక్షించడం వంటి అంశాలపై కూడా ఈ సదస్సులో విపులంగా చర్చించారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధి

న్యూఢిల్లీ, జులై 29: గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసి గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన (ఖఓఊజ-ఎ) 2000వ సంవత్సరంలో ప్రారంభించబడింది. 2001 జనాభా లెక్కల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా రహదారులను నిర్మించేందుకు ఒకసారి అమలు జరిగే ప్రత్యేక కార్యక్రమంగా ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన ప్రారంభించబడింది. .

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎంపిక చేసిన 50,000 కిలోమీటర్ల పొడవైన రోడ్లు, మేజర్ గ్రామీణ రోడ్ల స్థాయిని మెరుగుపరచడానికి 2013 సంవత్సరంలో ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన -ఎఎ ప్రారంభించబడింది.

వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో రహదారి సౌకర్యాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన తో సమాంతరంగా రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ ఫర్ లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం ఎఫక్టెడ్ ఏరియా పథకం

2016 లో ప్రారంభమైంది. వామపక్ష తీవ్రవాద ప్రభావం ఎక్కువగా ఉన్న 44 జిల్లాలు మరియు వాటి చుట్టుపక్కల ఉన్న 9 రాష్ట్రాల్లో ఉన్న జిల్లాల్లో రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ప్రారంభించబడింది.

2019 సంవత్సరంలో, గ్రామీణ వ్యవసాయ మార్కెట్లు (గ్రామ్‌లు), హయ్యర్ సెకండరీ పాఠశాలలు మరియు ఆసుపత్రులకు నివాసాలను కలుపుతూ నిర్మించిన రహదారులను పటిష్టం చేయడానికి ప్రభుత్వం 2019 లో ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన-ఎఎఎ ని ప్రారంభించింది.ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన-ఎఎఎ లో 1,25,000కిలోమీటర్ల రహదారులు, గ్రామీణ రహదారులు పటిష్టం చేయబడతాయి.

ప్రారంభం అయిన నాటి నుంచి 21.07.2022 వరకు ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద వివిధ కార్యక్రమాల ద్వారా 7,93,568 కిలోమీటర్ల రహదారులలో మొత్తం 1,84,056 రోడ్లు, మరియు 10,082 వంతెనలు మంజూరు చేయబడ్డాయి, వీటిలో మంజూరు చేసిన 7,12,638 రోడ్లలో 1,70,857 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం, 7,264 వంతెనల నిర్మాణం పూర్తయింది.

ప్రస్తుతం, 8 ఈశాన్య రాష్ట్రాలు మరియు 2 హిమాలయ రాష్ట్రాలు (హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్) మినహా అన్ని రాష్ట్రాలకు ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన నిధుల భాగస్వామ్య విధానం కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య 60:40 గా ఉంది. ఈ రాష్ట్రాలు మరియు జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో నిధుల నిష్పత్తి 90:10 గా ఉంది. ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన ని అమలు చేస్తున్న ఇతర కేంద్రపాలిత ప్రాంతాలకు నిధులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది.

ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వకంగా తెలిపారు.

దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు : మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ , జులై 29: దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 220 మంది లబ్ధిదారులకు దళిత బంధు ద్వారా మంజూరైన యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, రామగుండం కార్పోరేషన్ మేయర్ అనిల్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోచుకుని పంచుకు తినే(డీపీటీ) ప్రభుత్వం కావాలా? సంక్షేమ(డీబీటీ) ప్రభుత్వం కావాలా?: సీఎం జగన్

అమరావతి, జులై 29: డీబీటీ అంటే.. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్. డీబీటీ ద్వారా అవినీతికి తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాల నిధుల్ని.. లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కాకినాడ గొల్లప్రోలు సభ నుంచి లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అదే సమయంలో చంద్రబాబు పాలనలో డీపీటీ సమర్థవంతంగా అమలు అయ్యిందని సీఎం జగన్ పేర్కొన్నారు.

చంద్రబాబు పాలనలో 'డీపీటీ' అంటే.. దోచుకో.. పంచుకో.. తినుకో అని సీఎం జగన్ నిర్వచించారు. డీపీటీ ద్వారా దుష్టచతుష్టయం అంటే చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5.. వీరికి తోడు దత్తపుత్రుడు అంతా కలిసి సామాజిక న్యాయం పాటించారని ఎద్దేవా చేశారు. కాపుల ఓట్లను మూటగట్టి చంద్రబాబుకు అమ్మడానికి దత్త పుత్రుడు ప్రయత్నిస్తున్నాడు.

మన ప్రభుత్వం డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం కావాలా? చంద్రబాబు హయాంలో ఉన్న దోచుకో, పంచుకో, తినుకో కావాలా?..అని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారాయన. చంద్రబాబు, పవన్, ఎల్లోమీడియాకు తెలిసింది అవినీతి మాత్రమే. చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు. హుద్‌హుద్ వచ్చినప్పుడు 11 రోజుల పాటు నేనే స్వయంగా ఉత్తరాంధ్రలో తిరిగా. ఆ సమయంలో పాచిపోయిన పులిహోర ప్యాకెట్లను బాధితులకు పంచాడు ఆయన. కానీ, మా హయాంలో విపత్తు వస్తే బాధితులను సక్రమంగా ఆదుకుంటున్నాం.

వరద బాధితులు ఏ ఒక్కరికీ ఇబ్బందులు లేకుండా రేషన్‌తో పాటు ప్రతీ ఇంటికి రూ.2 వేలు ఇస్తున్నాం. చంద్రబాబు తన పాలనలో ఒక్క రూపాయి ఇవ్వలేకపోయారు. అలాగే.. జగనన్న పాలనలో లబ్ధి జరగలేదని చంద్రబాబు ఏ ఒక్కరినీ చూపలేకపోయారు. అబద్ధాల మార్క్ చంద్రబాబు కావాలా? ఎలాంటి వివక్ష లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఈ ప్రభుత్వం కావాలా?.. ఎవరి పాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సీఎం జగన్ పిలుపు ఇచ్చారు.

పారిశ్రామికంగా రాణించేందుకు 'కెనరా' సహకారం

హైదరాబాద్, జులై 29: కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయదలచిన వారికి, ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారికి పారిశ్రామిక రంగంలో రాణించేందుకు కెనరా బ్యాంక్ పూర్తి సహకారం అందిస్తున్నదని కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అనంత్ జల్లోన అన్నారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ) ఆడిటోరియం హాలులో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ యాదయ్యలతో పాటు పలు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్, సెంట్రల్ ఫుడ్ అండ్ టెక్నోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ ఆరోమాటిక్స్ ప్లాంట్స్, కెనరా బ్యాంక్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ కార్యాలయానికి చెందిన రిసోర్స్ పర్సన్లు, బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అనంత్ జల్లోన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ఇప్పటికే పరిశ్రమలు నడిపిస్తున్న పారిశ్రామిక వేత్తలకు సహకారం అందిస్తున్నదని తెలిపారు. అదే విధంగా కొత్తగా ఏర్పాటు చేయదలిచిన పరిశ్రమలకు సైతం సహకారం అందించి పారిశ్రామిక రంగంలో నిలదొక్కుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాలను ప్రారంభించనున్న శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, జులై 29: జాతీయ విద్యా విధానం 2020 ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా 2022, జూలై 29న కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ సమక్షంలో విద్య, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన అనేక నూతన కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

విద్యా శాఖ సహాయ మంత్రులు శ్రీ సుభాష్ సర్కార్, శ్రీమతి అన్నపూర్ణా దేవి, శ్రీ రాజ్ కుమార్ రంజన్ సింగ్, నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారు. న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన యూట్యూబ్ తో పాటు ఇతర సోషల్ మీడియా హ్యాండిల్స్ లో కూడా ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చు.

డిజిటల్ విద్య, సృజనాత్మకత, విద్య మరియు నైపుణ్య అభివృద్ధి, ఉపాధ్యాయ శిక్షణ మరియు మదింపును సమన్వయం చేయడం వంటి రంగాలతో సహా విద్య మరియు స్కిల్ డెవలప్ మెంట్ వర్టికల్స్ యొక్క మొత్తం స్పెక్ట్రమ్ ని ప్రారంభించబోయే ఈ కార్యక్రమాలు కవర్ చేస్తాయి. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంతో పాటు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, ప్రముఖుల ప్రసంగం కూడా ఉంటుంది.. జాతీయ విద్యా విధానం 2020 అమలు ప్రయాణం గురించిన చర్చలు కూడా జరుగుతాయి.

ఆడపిల్లల విలువ పట్ల అవగాహనను పెంచుతున్న బేటీ బచావో, బేటీ పఢావో పథకం

న్యూఢిల్లీ, జులై 29: 'బేటీ బచావో-బేటీ పఢావో' పథకానికి ప్రత్యేక సూచనతో విద్య ద్వారా మహిళల సాధికారతపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ BBBP పథకం అమలును సమీక్షించింది. తన 5వ నివేదికలో, ఖూఅ ఇంటర్ ఎలియా గత ఆరేళ్లుగా, కేంద్రీకృత న్యాయవాదం ద్వారా BBBP రాజకీయ నాయకత్వం మరియు బాలికల విలువపై జాతీయ స్పృహ దృష్టిని ఆకర్షించగలిగింది. ఇంకా, మహిళల భద్రత, భద్రత మరియు సాధికారత కోసం ఒక గొడుగు పథకం అయిన మిషన్ శక్తి యొక్క వివిధ భాగాల క్రింద పరిగణించిన పథకాన్ని మెరుగుపరచడం కోసం ఖూఅ వారి సిఫార్సును ముందుకు తెచ్చింది.

బేటీ బచావో బేటీ పఢావో (BBBP) పథకం, క్షీణిస్తున్న బాలల లింగ నిష్పత్తి (CSR) మరియు జీవిత కాలంలో నిరంతరాయంగా బాలికలు మరియు మహిళల సాధికారత సంబంధిత సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకంలోని ముఖ్య అంశాలలో దేశవ్యాప్తంగా మీడియా మరియు న్యాయవాద ప్రచారం మరియు ఎంపిక చేసిన 405 జిల్లాల్లో బహుళ రంగాల జోక్యాలు ఉన్నాయి.

అనేది ఆడపిల్లలకు విలువనిచ్చే దిశగా సమాజంలో ఒక దృక్పథ మార్పు తీసుకురావడానికి రూపొందించారు కాబట్టి, పథకం అవగాహన మరియు ప్రవర్తనా మార్పును సృష్టించేందుకు ప్రారంభ దశలో మీడియా న్యాయవాదం వైపు ఖర్చు ఎక్కువగా ఉండేది. BBBP క్రింద న్యాయవాద ప్రచారం BBBP బ్రాండ్‌ను విజయవంతంగా స్థాపించగలిగింది. ఇది అద్భుతమైన రీకాల్ విలువను కలిగి ఉంది. జాగ్రత్తగా రూపొందించిన ::::ఖ మీడియా ప్రచారాల ఫలితంగా, ట్యాగ్‌లైన్ చాలా ప్రజాదరణ పొందింది. తద్వారా ఇది ఇంట్లో డిన్నర్ టైమ్ చర్చలకు, వ్యక్తిగత వాహనాల పైనా థీమ్ గా చోటు సంపాదించింది. ఇప్పుడు, పథకం కారణంగా అవగాహన కల్పించగలిగినందున, గత 2 సంవత్సరాలలో మీడియా వాదించే ప్రచారంపై దృష్టి సున్నా బడ్జెట్ లేదా కనిష్ట వ్యయానికి మార్చారు.

ఉచిత సలహాలు మాని.. మీ పార్టీ ఎంపీలతో రాజీనామా చేయించాలి : కొడాలి నాని

అమరావతి, జులై 29: వైసీపీ ఎంపీలు రాజీనామా చేయాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి కొడాలి నాని స్పందించారు. ఎప్పుడు రాజీనామాలు చేయాలో తమకు, జగన్ కు తెలుసని.. చంద్రబాబు సలహాలు తమకు అవసరం లేదని అన్నారు. "చంద్రబాబు ఉచిత సలహాలు మాని మీ పార్టీ ముగ్గురు ఎంపీలు, రాజ్యసభ సభ్యులచే రాజీనామా చేయించాలి" అని డిమాండ్ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేల పదవులకు రాజీనామాలు చేయించి వైసీపీ ద్వారా గెలిపించిన చరిత్ర జగన్‌ది అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేను కాదు కదా సమస్యపై సర్పంచ్‌ను కూడా రాజీనామాను చేయించని వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. ఎన్నికలంటే పారిపోయే చంద్రబాబు తమకు సలహాలు ఇవ్వడం హాస్యాస్

తిరుమలలో భక్తుల రద్దీ- శ్రీవారి దర్శనానికి 7 గంటల సమయం

తిరుమల, జులై 29: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. 11 కంపార్టుమెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉండగా వీరికి 7 గంటల్లో దర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. నిన్న శ్రీవారిని 67,364 మంది భక్తులు దర్శించుకోగా 25,058 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.21 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.

నగరంలో ఆజాది కా అమృత్ మహోత్సవం

విజయనగరం, జులై 29: ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 150 అడుగుల జాతీయ పతాకంతో రాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ పి.నాగేశ్వర రావు, ఈఈ కృష్ణమూర్తి, జిల్లా యూత్ అధికారి విక్రమాదిత్య, జిల్లా నోడల్ అధికారి పి.ఆనంద్ బాబు పాల్గొన్నారు. నగరంలోని మూడు లాంతర్లు కూడలి నుంచి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు జరిగిన ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన ట్రాక్ నిర్మాణ పనులు.. పలు రైళ్లు రద్దు..

అమరావతి, జులై 29: నూతన ట్రాక్ నిర్మాణ పనుల వల్ల అనకాపల్లి జిల్లా ఎలమంచిలి రైల్వే స్టేషన్ గుండా వెళ్లే రెండు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే పాక్షికంగా రద్దు చేసింది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లే విజయవాడ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ నంబర్లు(12717, 12718), గుంటూరు నుంచి విశాఖపట్నంకు వెళ్లే గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17239, 17240) రైళ్లను ఆగస్టు 2వ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ-తుని మధ్య, సింహాద్రి ఎక్స్‌ప్రెస్ గుంటూరు-సామర్లకోట మధ్య రాకపోకలు సాగిస్తాయని రైల్వే అధికారులు తెలిపారు. కాకినాడ నుంచి విశాఖపట్నం వెళ్లే కాకినాడ రైలును వచ్చే నెల రెండో తేదీ వరకు పూర్తిగా రద్దు చేసినట్టు వివరించారు.

పార్లమెంటు సమావేశాల్లోనే గిరిజన రిజర్వేషన్ పెంపును ఆమోదించాలి

- తెరాస నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): బిజెపి పాలిత కేంద్ర ప్రభుత్వానికి గిరిజనులపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం జరుగుతున్న ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింపజేయాలని ఖమ్మం జిల్లా తెరాస సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గిరిజన జనాభా 6 శాతం ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అది 12శాతానికి పెరిగింది. దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, శాసనసభలో ఐదు సంవత్సరాల క్రితమే రిజర్వేషన్ పెంపుకై ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగింది. రాష్ట్ర అసెంబ్లీలో అధికారికంగా, ఏకగ్రీవంగా పాసైన బిల్లును 29 మే 2017న రాష్ట్ర శాసన సభ ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపడం జరిగిందని, అది అందినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎక్నాలెడ్జ్ మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిందని తెలిపారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు రాష్ట్ర మంత్రులు పలు మార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని స్వయంగా కలిసి రిజర్వేషన్ పెంపు విషయంలో చెప్పిన కేంద్రం పట్టించుకున్న పాపాన పోలేదు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాల్సిన కేంద్రం పట్టించుకోకపోవడంతో గిరిజన విద్యార్థి లోకం విద్య, ఉద్యోగం, ఉపాధి, కల్పనలో ఎంతో నష్టపోతున్నది. బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి గిరిజనులపై చిత్తశుద్ధి ఉంటే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే గిరిజన రిజర్వేషన్ పెంపు బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింప చేయాలని లేకపోతే గిరిజనులు అంత ఏకతాటిపైకి వచ్చి బిజెపి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని లక్ష్మణ్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.

చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో 42వ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 29: అన్నా యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవం ఈ రోజున చెన్నై లో జరుగగా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆ కార్యక్రమాని కి హాజరు అయ్యారు. ఈ సందర్భం లో పాలుపంచుకొన్న వారి లో తమిళ నాడు గవర్నరు శ్రీ ఆర్.ఎన్. రవి, తమిళ నాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్.కె. స్టాలిన్ లతో పాటు కేంద్ర మంత్రి శ్రీ ఎల్. మురుగన్ కూడా ఉన్నారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, పట్టాల ను అందుకొన్న విద్యార్థుల ను అభినందించారు. "ఇవాళ జరుగుతున్న అన్నా యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవం లో పట్టభద్రులు అవుతున్న వారు అందరికి ఇవే అభినందనలు. మీరు మీ యొక్క మనస్సుల లో మీకంటూ ఒక భవిష్యత్తు ను ఇప్పటికే సంకల్పించుకొని ఉండి ఉంటారు. ఈ కారణం గా, నేటి రోజు కార్యసిద్ధుల కు సంబంధించినటువంటి దినం మాత్రమే కాదు, ఇది ఆకాంక్ష ల దినం అని కూడా చెప్పాలి", అని ఆయన అన్నారు. వారి ని రేపటి రోజు నాయకులు గా ప్రధాన మంత్రి పేర్కొంటూ, విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు చేసిన త్యాగాల ను గురించి, అలాగే విశ్వవిద్యాలయం లోని అధ్యాపక సిబ్బంది మరియు అధ్యాపకేతర సిబ్బంది అందించినటువంటి సమర్థన ను గురించి కూడా ప్రస్తావించారు.

ప్రధాన మంత్రి 125 సంవత్సరాల క్రితం మద్రాసు గా వ్యవహారం లో ఉన్న ప్రాంతం లో భారతదేశ యువత సమక్షం లో నిలచిన అవకాశాల ను గురించి స్వామి వివేకనంద గారు ఆడిన మాటల ను గుర్తు కు తెచ్చుకొన్నారు. "యావత్తు జగత్తు భారతదేశం యొక్క యువతకేసి ఆశ గా చూస్తున్నది. ఎందుకంటే మీరు దేశాని కి వృద్ధి తాలూకు చోదక శక్తులు గా ఉన్నారు, మరి భారతదేశం ప్రపంచం యొక్క వృద్ధి కి చోదక శక్తి గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

అన్నా యూనివర్సిటీ తో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ శ్రీ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ కు ఉన్న అనుబంధాన్ని కూడా ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొన్నారు. "ఆయన ఆలోచన లు, ఆయన బోధించిన విలువ లు మీకు ఎల్లప్పటికీ ప్రేరణ ను అందిస్తూ ఉండు గాక", అని ప్రధాన మంత్రి అన్నారు.

కోవిడ్-19 మహమ్మారి ని ఇదివరకు ఎన్నడూ ఎరుగనిది అని ప్రధాన మంత్రి అన్నారు. అది వంద సంవత్సరాల కాలం లో ఒకసారి విరుచుకు పడేటటువంటి సంక్షోభం. అటువంటిది తలెత్తినప్పుడు ఏమి చేయాలి? అనేది ఎవరికీ తెలియదు. అది ప్రతి ఒక్క దేశాని కి పరీక్ష గా నిలచింది. గడ్డు స్థితులు అనేవి మన లోని సామర్థ్యాన్ని బయటపెడతాయి అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం తనకు తెలియని దాని కి ఎంతో విశ్వాసం తో ఎదురొడ్డి నిలబడింది. ఇందులో శాస్త్రవేత్తలు, ఆరోగ్య సంరక్షణ రంగం లోని వృత్తి నిపుణులు మరియు సామాన్య ప్రాజానీకం యొక్క పాత్ర ధన్యవాదాలు పలకడాని కి అర్హమైంది గా ఉంది. ఫలితం గా భారతదేశం లో ప్రతి ఒక్క రంగం ఒక సరికొత్త చైతన్యం తో తొణికిసలాడింది అని ఆయన అన్నారు. పరిశ్రమ, పెట్టుబడి, నూతన ఆవిష్కరణ లు, అంతర్జాతీయ వ్యాపారం.. ఇవి అన్నీ భారతదేశం అగ్ర భాగాన నిలచేటట్లుగా దోహదపడుతున్నాయి అని ఆయన అన్నారు. కిందటి సంవత్సరం లో భారతదేశం ప్రపంచం లోకెల్లా రెండో అతి పెద్ద మొబైల్ ఫోన్ తయారీదారు గా లెక్క కు వచ్చింది అని ప్రధాన మంత్రి అన్నారు. నూతన ఆవిష్కరణ అనేది జీవన విధానం గా మారిపోతున్నది.

కేవలం 6 సంవత్సరాల కాలం లో గుర్తింపు పొందిన అటువంటి స్టార్ట్-అప్స్ సంఖ్య 15,000 శాతం మేరకు వృద్ధి చెందిందని ఆయన అన్నారు. కిందటి సంవత్సరం లో భారతదేశం ఇది వరకు ఎన్నడూ లేనంతగా 83 బిలియన్ డాలర్ లకు పైచిలుకు ఎఫ్ డిఐ ని అందుకొంది అని ప్రధాన మంత్రి తెలిపారు. మన స్టార్ట్-అప్స్ సైతం మహమ్మారి అనంతర కాలం లో అపూర్వమైనటువంటి స్థాయి లో నిధుల ను అందుకొన్నాయి. వీటన్నింటికీ మించి, అంతర్జాతీయ వ్యాపారం పరం గా చూస్తే భారతదేశం యొక్క స్థానం ఇంత వరకు ఎన్నడూ లేనంతటి ఉత్తమమైన స్థాయి లో ఉన్నది అని ప్రధాన మంత్రి అన్నారు.

సాంకేతిక విజ్ఞానం ముందు వరుస లో నిలచి అంతవరకు ఉన్న స్థితి ని గణనీయం గా మార్చి వేస్తున్నటువంటి కాలం లో, మూడు ముఖ్యమైన అంశాలు భారతదేశాని కి అనుకూలం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. వీటిలో ఒకటో అంశం సాంకేతిక విజ్ఞానం పట్ల మక్కువ ఉండడం. సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడం లో సౌకర్యం తాలూకు భావన అంతకంతకు పెరుగుతున్నది. నిరుపేద లు సైతం దీనిని అక్కున చేర్చుకొంటున్నారు అని ఆయన అన్నారు. "ఇక రెండో అంశం ఏమిటి అంటే అది నష్టభయాన్ని భరించే వారి పట్ల విశ్వాసం ఉండడం. ఇంతకు ముందు నలుగురు గుమికూడే సందర్భాలు తటస్థించినప్పుడు ఒక యువకుడు గాని, లేదా ఒక యువతి గానీ తాను ఒక నవపారిశ్రామికవేత్త ను అని పరిచయం చేసుకోవడం అంటే అది ఎంతో కష్టం గా ఉండేది. 'జీవితం లో స్థిరపడు' అని వారి తో ప్రజలు అనే వారు. ఇక్కడ జీవితం లో స్థిరపడటం అంటే నెల తిరిగేసరికల్లా జీతం వచ్చే ఉద్యోగాన్ని సంపాదించుకోమని అర్థం అని ప్రధాన మంత్రి వివరించారు. మూడో అంశాన్ని గురించి ఆయన చెప్తూ- సంస్కరణ పట్ల మొగ్గు చూపే స్వభావం అలవడిందన్నారు. ప్రధాన మంత్రి ఇంకా ఇలా మాట్లాడారు.. "మునుపు ఒక బలమైన ప్రభుత్వం అంటే అది ప్రతి ఒక్క విషయాన్ని మరియు ప్రతి ఒక్కరి ని అదుపు లో ఉంచాలి అనేటటువంటి అభిప్రాయమంటూ ఉండేది. కానీ మేం దీనిని మార్చాం. ఒక శక్తివంతమైన ప్రభుత్వం అన్నిటిని గాని, లేదా అందరి ని గాని కట్టడి చేయదు. అది జోక్యం చేసుకోవాలి అనేటటువంటి వ్యవస్థ లోని ఆవేశాని కి పగ్గం వేస్తుంది. ఒక పటిష్టమైన ప్రభుత్వం ఆంక్షల ను విధించేది కాకుండా ప్రతిస్పందన పూర్వకమైంది గా ఉంటుంది. ఒక బలమైన ప్రభుత్వం ప్రతి రంగం లోకి చొరబడి పోదు, అది తనకు తాను పరిమితి ని విధించుకొంటుంది. అంతేకాకుండా ప్రజల లోని ప్రతిభ పాటవాల కు అవకాశాల ను కల్పిస్తుంది" ఆయన విడమరచి చెప్పారు. "ఒక బలమైన ప్రభుత్వం యొక్క చేవ అనేది అది ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకో జాలదు అనే విషయాన్ని గాని లేదా అది ప్రతి ఒక్క పని ని చేయజాలదు అనే విషయాన్ని గాని అంగీకరించగలిగే అణకువ లో ఇమిడి ఉంటుంది." అని ఆయన స్పష్టంచేశారు. ఈ కారణం గా సంస్కరణ లు ప్రజల కు మరియు ప్రతి ఒక్క రంగం లో వారు చూపే ప్రతిభ కు మరిన్ని అవకాశాల ను అందిస్తున్నాయి అని ఆయన అన్నారు. జాతీయ విద్య విధానం రూపకల్పన ద్వారా యువత కు అందించినటువంటి స్వాతంత్ర్యాన్ని మరియు సరళత్వాన్ని అందించడంతో పాటు గా వ్యాపార నిర్వహణ లో సౌలభ్యం కోసం 25,000 నియమాల ను పాలించడవలసినటువంటి అగత్యం లేకుండా ఆ నియమాల ను రద్దు చేయడం కూడా జరిగిందనే ఉదాహరణల ను గురించి ఆయన ప్రస్తావించారు "ఎంజెల్ టాక్స్ తొలగింపు, వెనుకటి తేదీ నుంచి వర్తించే పన్ను ను ఎత్తివేయడం తో పాటు కార్పొరేట్ పన్ను లో తగ్గింపు వంటి చర్య లు పెట్టుబడుల ను మరియు పరిశ్రమ ను ప్రోత్సహిస్తున్నాయి. డ్రోన్స్ తయారీ, అంతరిక్షం, ఇంకా జియో స్పేశల్ రంగాల లో ప్రవేశపెట్టిన సంస్కరణ లు సరికొత్త బాటల ను పరుస్తున్నాయి", అని ఆయన అన్నారు.

యువత మరియు దేశం ల పురోగతి కి నడుమ న ఒక లంకె ఉంది అని ప్రధాన మంత్రి నొక్కివెప్పారు. "మీరు వృద్ధి చెందితే భారతదేశం వృద్ధి చెందినట్లు. మీరు నేర్చుకొనేవి భారతదేశాని కి పాఠాలు. మీ గెలుపు భారతదేశాని కి లభించేటటువంటి విజయం" అని చెబుతూ, ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమం లో భాగం గా ప్రధాన మంత్రి 69 మంది స్వర్ణ పతక విజేతల కు బంగారు పతకాల ను మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అన్నా యూనివర్సిటీ ని 1978వ సంవత్సరం లో సెప్టెంబర్ 4వ తేదీ నాడు స్థాపించడం జరిగింది. దీనికి తమిళ నాడు పూర్వ ముఖ్యమంత్రి శ్రీ సి.ఎన్. అన్నా దురై పేరు ను పెట్టారు. విశ్వవిద్యాలయానికి తమిళ నాడు లో 13 కళాశాల లు, 494 అనుబంధ కళాశాల లతో పాటు మూడు ప్రాంతీయ ప్రాంగణాలు ఉన్నాయి. ఆ ప్రాంతీయ ప్రాంగణాలు తిరునెల్ వేలి, మదురై, కోయంబత్తూరు లలో ఉన్నాయి.

పర్యావరణ పరిరక్షణకై నడుం బిగించిన "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల చిన్నారులు

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఖమ్మం నగరంలోని ''స్మార్ట్ కిడ్జ్ పాఠశాల'' చిన్నారులు పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలలో భాగంగా "గ్రీన్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు గ్రీన్ దుస్తులను ధరించి ప్రతి ఒక్క విద్యార్థి తమ ఇంటి వద్ద నుండి ఒక మొక్కను తీసుకొచ్చి పాఠశాలలో మానవహారంగా ఏర్పడి ఆ మొక్కలను పాఠశాల ఆవరణంలో నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను అదేవిధంగా ఆకుపచ్చటి రంగులతో హరితహారం మొక్కల యొక్క చిత్రాలను ముగ్గుల రూపంలో వేసి అలరించారు. ఫ్లకడ్లను ప్రదర్శిస్తూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యతను అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కల్ని పెంచాల్సిన అవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మొక్కలు పెంచడం వల్ల పర్యావరణ పరిరక్షించగలమని ప్రతి ఒక్కరు కూడా మొక్కలను నాటి వాటినే సంరక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పిల్లలకు చిరుప్రాయం నుండే "పర్యావరణ పరిరక్షణ" బాధ్యతను గుర్తు చేయాల్సిన అవసరం తల్లిదండ్రుల పైన ఉపాధ్యాయుల పైన ఉందని,చెట్లను పెంచడం ద్వారా అవి మానవాళికి జీవనాధారం అని, వాటి ద్వారా పర్యావరణాన్ని దాని సమతుల్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, పర్యావరణం దెబ్బతింటే ఆ ప్రభావం మనుషుల జీవితాల మీద ఆరోగ్యం మీద చుట్టూ పరిసరాల మీద పడే అవకాశం ఉందని కాబట్టి పర్యావరణాన్ని పరిరక్షించుకొని మొక్కలను పెంచుకోవడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉండగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాలకు ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

భూమి కోసం దారుణం- తాతను చంపిన మనుమలు

కరీంనగర్ , జులై 29: భూమి కోసం ఆశ పడి తాతనే చంపిన మనమలను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో ఏసీపీ సారంగపాణి వివరాలను వెల్లడించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన జంగా లింగయ్య అనే రిటైర్డ్ సింగరేణి ఉద్యోగికి ఇద్దరు కూతుర్లు రాజమ్మ, వరలక్ష్మి ఉన్నారన్నారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో 2.18 ఎకరాల భూమి ఉండగా, పెద్ద కూతురు రాజమ్మకు వ్యవసాయం కోసం ఇచ్చాడన్నారు. గత ఏడాది క్రితం ఇద్దరు కూతుళ్లు ఒక్కొక్కరికి ఎకరం చొప్పున రిజిస్ట్రేషన్ చేయించాడన్నారు. ఈ క్రమంలో పెద్ద కూతురు కూతురు అనిత పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పడంతో ఆమె పేరునే చెయించాడన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద కూతురు కుమారులు నర్ల సంతోష్, రవిలు లింగయ్య మొత్తం భూమిని సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో గత పది నెలల క్రితం బ్యాంకు లోన్ పేరుతో సాక్షి సంతకం కావాలని తెల్ల బాండ్ పేపర్లపై లింగయ్య వేలిముద్రలు తీసుకొని రూ. 14.70 లక్షలకు మొత్తం 2.18 ఎకరాల భూమిని సంతోష్‌కు అమ్మినట్లు డాక్యుమెంట్ రాసుకున్నాడన్నారు.

అప్పటి నుంచి ఈ భూమి విషయంలో గొడవలు చేస్తూ చిన్న కూతురు వరలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులను భూమి వద్దకు రాకుండా బెదిరిస్తూ గతంలో దాడికి కూడా పాల్పడగా, కేసులు కూడా నమోదయ్యాయన్నారు. తరచూ గొడవలు జరుగుతుండడంతో లింగయ్య, అతని భార్య ఓదెమ్మలను చంపితేనే భూమి మొత్తం సొంతమవుతుందని భావించి ఈనెల 27న ఇంట్లో ఎవరూ లేని సమయంలో సంతోష్, రవిలు లింగయ్య, ఓదెమ్మలపై కర్రలతో దాడి చేసి బైక్‌పై పారిపోయాడన్నారు. ఈ దాడిలో గాయపడ్డ లింగయ్య కరీంనగర్‌లో చికిత్స పొందుతూ మృతిచెందగా, ఓదమ్మ ఆస్పత్రిలోనే ఉందన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని సీఐ ఇంద్రసేనారెడ్డి నేతృత్వంలో మూడు ప్రత్యేక టీమ్‌లు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారన్నారు. వారి వద్ద నుంచి బైక్‌తోపాటు దాడికి ఉపయోగించిన కర్రను స్వాధీనం చెసుకున్నామన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై ఉపేందర్, అశోక్ రెడ్డి, ఏఎస్ఐ తిరుపతి, పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి, గణేష్, అనిత్, మల్లేశం, నవీన్, ఇతర సిబ్బందిని ఏసీపి అభినందించారు.

సింగరేణి స్థలాల్లో ఉన్న వారికి.. ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలు

భద్రాద్రి కొత్తగూడెం, జులై 29: సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని ఉంటున్న పేదలు.. వాటి క్రమబద్ధీకరణ పట్టాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించినట్లు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్‌తో కలిసి గురువారం నిర్వహించిన ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో ఆరు వేల మందికి 76 జీవో ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలు అందించినట్లు చెప్పారు. 141, 142, 143 సర్వే నెంబర్లలో ఉన్న భూముల్లో నివాసం ఉంటున్న వారికి క్రమబద్ధీకరణ చేస్తున్నామన్నారు.

వాస్తవానికి దరఖాస్తు గడువు ఈ నెల 26తోనే ముగిసినప్పటికీ.. ఇంకా చేసుకోని వారు, గతంలో రిజెక్టు అయినవారు వచ్చే నెల 12లోపు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ జీవో ద్వారా పట్టాలు క్రమబద్ధీకరణ చేయడం వల్ల వాటిని దానం చేయడం, గిఫ్టుగా ఇవ్వడం, రుణాలు తీసుకోవడం వంటి వెసులుబాట్లు కలుగుతాయన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అనుమతులూ లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టకూడదని సూచించారు. గతంలో ఎప్పుడో ఇంటి నిర్మాణం చేసుకున్న వారు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులవుతారని అన్నారు.

అనంతరం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. ఈ పట్టాల క్రమబద్ధీరణ సింగరేణి ప్రాంతాల్లో ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు 7,046 మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 4,749 మంది దరఖాస్తులు ఆమోదం పొందాయని అన్నారు. వారిలో 4,640 మందికి పట్టాలు పంపిణీ చేశామని, వారిలో 4,186 మంది రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని వివరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్స్‌న్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ అనిల్, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గట్టిగా ఏడుస్తూ..వింతగా ప్రవర్తించిన విద్యార్థులు -హడలిపోయిన టీచర్లు-పరిశీలిస్తోన్న నిపుణులు

న్యూఢిల్లీ, జులై 29: ఓ స్కూల్ లో విద్యార్థినిలు గట్టిగా ఏడుస్తూ..అరుస్తూ..నేలపై దొర్లుతూ..గోడకి తలబాదుకుంటూ..వణికిపోతూ కనిపించారు. దాంతో స్కూల్ టీచర్లు హడలెత్తిపోయారు.ఈ సంఘటన ఉత్తరాఖాండ్ లో చోటు చేసుకుంది.దాంతో ఏమయిందోనని కంగారుపడ్డ టీచర్లు పిల్లల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. కానీ, వారు టీచర్ల మాటలు వినిపించుకునే స్థితిలో లేకపోవడంతో సాధ్యం కాలేదు. దీంతో పిల్లల పరిస్థితిపై వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అయితే, తర్వాత కాసేపటికి ఈ పరిస్థితి దానంతట అదే సద్దుమణిగింది. ఈ ఘటనపై ప్రిన్సిపల్ వెంటనే జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

దీంతో అధికారులు కొందరు వైద్యులు, మానసిక నిపుణులను పాఠశాలకు పంపించారు. వారు వచ్చిన సమయంలో కూడా పిల్లలు ఇలాగే ప్రవర్తించారు. తర్వాత పిల్లలకు రకరకాల పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహించారు. సాధారణంగా ఇలా ఒకేసారి ఎక్కువమంది ఇలా వింతగా, విచిత్రంగా ప్రవర్తించడాన్ని మాస్ హిస్టీరియా అంటారు. పిల్లలు ఇలా చేయడానికి కారణాలేంటి అని.. వారిని అనేకరకాలుగా పరీక్షించారు వైద్యులు. చివరికి ఇటీవలి వరదల్లో తమ స్నేహితురాలు చనిపోవడాన్ని జీర్ణించుకోలేకపోయినట్లు.. దానివల్లే ఇలా చేశారేమో అని, అది కూడా ఈ ప్రవర్తన కు ఒక కారణం అయి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

మరోవైపు పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని.. కొంతమంది కంటి సమస్యలు కూడా ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఇలాంటి ఘటనలే ఇటీవలి కాలంలో అక్కడి మరికొన్ని ప్రభుత్వ స్కూల్లో కూడా జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ అంశంపై నిపుణుల పరిశీలన కొనసాగుతోంది. ఈ సమయంలో స్కూల్ లోని కొందరు వీడియోలు తీశారు. వాటిని సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేయడంతో.. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

ప్రజలు డ్రై డే పాటించేలా 100 బృందాలు ఏర్పాటు : మంత్రి గంగుల

కరీంనగర్ , జులై 29: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలో దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు ప్రతి శుక్ర ,ఆదివారం డ్రై డే ను పాటించేలా అవగాహన కల్పిస్తాం. అదుకోసం 100 బృందాలను ఏర్పాటు చేసినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లె లో డ్రైడే పురస్కరించుకుని డ్రై డేను ప్రారంభించారు.

మంత్రి ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఇంటి ముందు నీటి తొట్లలో ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ బాధ్యత అన్నారు. విషజ్వరాల పై తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు.

విష జ్వరాలు ప్రబలిన తరువాత కాకుండా జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ప్రజలందరూ ప్రతి శుక్ర, ఆదివారాలను డ్రై డేలుగా పాటించాలని, ప్రజల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు తమ ఇంటి ముందు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ద్వారాలను అరికట్టవచ్చు అన్నారు.

డ్రై డే ను విజయవంతం చేసేందుకు 5గురు సభ్యులతో గల 100 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మందుల కొరత లేదని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

కొడుకు మృతిని తట్టుకోలేక చెరువులో దూకిన తల్లి..

మెదక్, జులై 29(నేటినిజం ప్రతినిధి):జిల్లాలోని రామాయంపేటలో (ఖీజీఎజీఎజీఎజూవబి) విషాదం చోట

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ల పంపిణీ...

మహబూబాబాద్, జులై 29 (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రములోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం యాభైనాలుగు మంది విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్కును ఉపసర్పంచ్ శ్రీరాం పురుషోత్తం (రాము) తన స్వంత ఖర్చులతో పంపిణీ చేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ఛైర్మన్ రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ జ్యోతిర్మయిసుధీర్, ఎంపీటీసీ సిరి శ్రీనివాస్ , పాఠశాల ఉపాధ్యాయులు తెరాస పార్టీ కార్యదర్శి సంజయ్ , గ్రామ అధ్యక్షుడు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు...

మంత్రి సత్యవతి రాథోడ్‌కు మాతృవియోగం

- సంతాపం ప్రకటించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ మాతృమూర్తి, గూగులోత్ దశమీ (80) మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. సత్యావతి రాథోడ్ కుటుంబానికి సానుభూతి తెలిపారు. దశమి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ నగర మేయర్

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 45వ డివిజన్ బురాన్ పురం నందు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, నిర్వహించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా చైతన్యవంతం చేస్తూ వారికి పలు సూచనలు చేశారు. అపార్ట్మెంట్లలో టెర్రస్ పైన పూల కుండీలలో పూల కుండి ప్లేట్లు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, రోళ్ళు, పాత సామాన్లు ఇంట్లో వాడని వస్తువులు వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు.

డెంగ్యూ జ్వరం వచ్చిన వారి ఇళ్లకు వెళ్లి సూచనలు చేశారు. నిల్వ ఉన్న నీటిలో లార్వా ను గుర్తించి అంతం చేయాలని, విష జ్వరాల బారిన పడకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

అనంతరం26 వ డివిజన్ సుగ్గల వారి వీధి,58 డివిజన్ దొరన్న కాలనీ నందు పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని,లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స చేయించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు, ఉపమేయర్ ఫాతిమా జోహార ముక్తార్, 45 వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, 58 వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత, డిఏంహెచ్ సంధ్య, డాక్టర్. చందన, డాక్టర్ సైదులు, డాక్టర్. సౌమ్య, మున్సిపల్ సహాయ కమిషనర్ మల్లేశ్వరి, మున్సిపల్ ఏసీపీ, ఏఎన్ఎంలు అర్ పి లు, అంగన్వాడీ టీచర్లు, ఆశలు, మలేరియా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు సంఘీభావంగా మద్దతు

ములుగు , జులై 29 (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో వేస్తున్న దీక్షలు నాలుగవ రోజుకు చేరుకోగా దీక్షకు సంఘీభావంగా మద్దతు తెలిపి మాట్లాడుతున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతి గౌడ్ ఈరోజు దీక్షలను సాయంత్రం ఐదు గంటలకు నిమ్మరసం ఇచ్చి ఈ రోజు దీక్ష విరమింపజేసిన ముంజల భిక్షపతి గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లంపల్లి మండలం చేస్తామని కెసిఆర్ 2018 నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు వచ్చిన కేసీఆర్ ములుగు జిల్లా తోపాటుగా మల్లంపల్లి మండలం ప్రకటించారు కానీ మల్లం పల్లి మండలం చెయ్యలేదు అందుకే ఇప్పటికైనా మల్లం పల్లి మండలం చేయాలని ముంజల భిక్షపతి గౌడ్ ఈరోజు దీక్ష విరమణ సందర్భంగా మల్లంపల్లి మండల సాధన సమితి దీక్షలో సాయంత్రం ఐదు గంటలకు ఆయన మాట్లాడుతూ డిమాండ్ చేశారు మేము ములుగు జిల్లా తో పాటుగా మల్లం పల్లి మండలం రాజపేట మండలం చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినాము మల్లం పల్లి మండలం మా ములుగు జిల్లా డిమాండ్ తో పాటు మల్లం పల్లి మండలం డిమాండ్ కూడా పెట్టినాను కావున ఇప్పటికైనా మల్లం పల్లి మండలం చేయాలని ముంజలు భిక్షపతి గౌడ్ ఈరోజు సాయంత్రం డిమాండ్ చేశారు ఈరోజు దీక్షలో కూర్చున్న వారు మైనింగ్ యజమాన్యం గుమస్తాల ఆధ్వర్యంలో నాలుగో రోజు దీక్ష కొనసాగడం జరిగినది

ఆహ్వానము

తెలుగు వెంకటేష్ గారు రచించిన "నూర్జహాన్ కు ప్రేమలేఖ"
పుస్తకావిష్కరణ సభ

2022 జులై-31 (ఆదివారం), సా॥ 5 గం॥లకు, మంచికంటి భవన్, ఖమ్మం.

సభాధ్యక్షులు : శ్రీ పోతగాని సత్యనారాయణ
ముఖ్యఅతిథి : శ్రీ కటుకోర్ముల ఆనందాచారి
తెలంగాణ సాహితి రాష్ట్ర కన్వీనర్
ఆత్మీయఅతిథులు : శ్రీ సీతారాం, ప్రముఖ కవి
: శ్రీ ప్రసేన్, ప్రముఖ కవి
: శ్రీమతి పురిమళ్ళ సునంద, ప్రముఖ కవయిత్రి
రచయిత : శ్రీ తెలుగు వెంకటేష్
పుస్తక పరిచయం : డా॥ కటుకోర్ముల రమేష్



స్వాగత వచనాలు : శ్రీమతి తోట సుభాషిణి
వందన సమర్పణ : శ్రీ గరికపాటి మణీందర్
తెలంగాణ సాహితి - ఖమ్మం

పద్మ అవార్డులు-2023 నామినేషన్లకు 2022 సెప్టెంబర్ 15 వరకు గడువు

న్యూఢిల్లీ, జులై 29: గణతంత్ర దినోత్సవం-2023 సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు మే 1, 2022 న ప్రారంభింపబడ్డాయి. పద్మ అవార్డుల నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2022. జాతీయ స్థాయిలో అందించే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో https://padmaawards.gov.in పోర్టల్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు మన దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. 1954 లో స్థాపించబడిన ఈ అవార్డులు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడతాయి.

ఈ అవార్డు 'పర్క్ ఆఫ్ డిస్టింక్షన్' ను గుర్తించటానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. వివిధ కళలు, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ప్రజాసంబంధాలు, సేవ, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమ, మొదలైన రంగాలలోను.. విభాగాలలో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు/ సేవలకు గాను ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది.

జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేకుండా వ్యక్తులందరూ ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు, శాస్త్రవేత్తలు తప్ప పీఎస్‌యూలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కారు.

పద్మ అవార్డులను "పీపుల్స్ పద్మ" గా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల దేశ పౌరులందరూ స్వీయ నామినేషన్‌లతో సహా నామినేషన్లు / సిఫార్సులు చేయాలని అభ్యర్థించడమైంది.

నామినేషన్ లు/సిఫారసులు పైన పేర్కొన్న పోర్టల్ పై లభ్యం అయ్యే నిర్దిష్ట ఫార్మాట్‌లలో పేర్కొనబడ్డ అన్ని సంబంధిత వివరాలను కలిగి ఉండాలి, సిఫారసు చేయబడిన ఆమె/ అతని సంబంధిత రంగం/వృత్తిలో వారి వారి విశిష్టమైన , అసాధారణ ప్రతిభ/ విజయాలు/ సర్వీస్ లకు సంబంధించిన వివరాలను స్పష్టంగా కథన రూపంలో గరిష్టంగా 800 పదాలలో తెలియజేయాలి.

అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు / విభాగాలు, రాష్ట్రాలు / యుటి ప్రభుత్వాలు.. భారత రత్న మరియు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్, ప్రతిభా వంతులైన వ్యక్తులను గుర్తించడానికి సమిష్టి ప్రయత్నాలు చేయవచ్చని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అభ్యర్థించింది.

సమాజంలోని బలహీన వర్గాలు, ఎస్సీలు మరియు ఎస్టీలు, దివ్యాంగ్ వ్యక్తులు సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వారిని ఇందుకు సిఫారసు చేయవచ్చు.

పద్మ అవార్డులకు సంబంధించిన మరిన్ని వివరాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (www.mha.gov.in), వెబ్ సైట్ లో 'అవార్డులు, పతకాలు' శీర్షిక కింద, పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in)అభిస్తాయి. ఈ అవార్డులకు సంబంధించిన నియమ నిబంధనలు https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్ తో వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

కారేపల్లి, జూలై 29: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. 'మన ఊరు మన బడి' పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని సూచించారు. కారేపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్.. తొలుత అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి విద్యార్థులకు అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి 'మన ఊరు -మన బడి' ద్వారా చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆక్రమణకు గురైన కారేపల్లి పెద్దచెరువు శిఖం భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మత్స్యకారులు చేపడుతున్న రిలేనిరాహారదీక్ష శిబిరం వద్దకు చేరుకొని వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పెద్దచెరువు అలుగు ప్రదేశంలో గల స్థలాన్ని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి పరిశీలించారు. అనంతరం పేరుపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రధానోపాధ్యాయుడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా మాదారం గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మెగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. అక్కడ నాటిన మొక్కలను, జరుగుతున్న పనులను పరిశీలించి స్థానిక సర్పంచ్ అజ్మీరా నరేశ్‌ను అభినందించారు. డోలమైట్ మైన్స్ అధికారులతో మాట్లాడుతూ వారి స్వాధీనంలో ఉన్న ఖాళీ స్థలాల్లో కూడా మొక్కలు నాటాలని సూచించారు. కారేపల్లి క్రాస్‌రోడ్ నుంచి కారేపల్లి వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఎదుగుతున్న మొక్కలను చూసి ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. డీఆర్‌డీవో విద్యాచందన, డీఈవో యాదయ్య, ఇరిగేషన్ డీఈ వెంకట్‌నాయక్, తహసీల్దార్ రవికుమార్, సర్పంచ్‌లు ఆదెర్ల స్రవంతి, అజ్మీరా నాగేశ్వరరావు, అజ్మీరా అరుణ, అజ్మీరా నరేశ్, ఎంపీవో రాజారావు పాల్గొన్నారు.

రాత పరీక్షలను విజయవంతం చేయాలి: పోలీస్ కమిషనర్

- అధికారులందరి సమన్వయ సహకారంతో సబ్-ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పెర్కొన్నారు

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి మరియు జెఎన్టియుహెచ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన నిర్వహించనున్న ఎస్ఐ ప్రిలిమ్స్ రాత పరీక్షల నేపథ్యంలో శుక్రవారం కొణిజర్ల మండలం తనికెళ్ళలో గల విజయ ఇంజనీరింగ్ కాలేజ్ లో నిర్వహించిన సంబంధిత అధికారుల సమన్వయ మరియు అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ శబరిష్, జిల్లా రీజినల్ కో-ఆర్డనేటర్ రామచంద్రరావు, విజయ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ రామసుబ్బారెడ్డి, చీఫ్ సుపర్డెంట్లు, ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్స్,

బయోమెట్రిక్ టెక్నికల్ బృందాలు, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 7వ తేదీన సబ్-ఇన్స్పెక్టర్, ఆగస్టు 21వ తేదీన కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు పోలీసు నియామక బోర్డు ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో జరిగే ఈ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం పకడ్బందిగా బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.

ఖమ్మం నగర పరిసరాలలోని 17 సెంటర్లలో 7932 మంది అభ్యర్థులు, సత్తుపల్లిలోని 13 సెంటర్లలో 5303 మంది అభ్యర్థులు ఎస్ఐ ప్రిలిమ్స్ రాత పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఆగస్టు 7 (ఉదయం 10 గంటల నుండి 1:00 గంటల వరకు) పరిక్ష కేంద్రల పరిసర ప్రాంతాలలో ఏలాంటి మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, అడ్వర్టైజ్మెంట్, ట్రాఫిక్ ఆంతరాయం కాకుండా, జిరాక్స్ సెంటర్ బంద్ చేసేలా పటిష్టమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

పరిక్ష కేంద్రాలను మూడు రోజుల ముందుగానే

సందర్శించి స్థానిక పరిస్థితులు అంచనా వేసి అవసరమైన బందోబస్తు, భద్రత చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.

పరిక్ష జరిగే సమయంలో సంబంధిత పరిక్ష నిర్వహణ, పర్యవేక్షణ అధికారులు మినహా పరిక్ష కేంద్రంలోనికి ఎవరికి అనుమతి లేదనే విషయాన్ని పోలీస్ సిబ్బంది

గ్రహించాలని సూచించారు.

పోలీస్ సిబ్బంది విధివిధానాలపై పోలీస్ అధికారులు మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు.

పరీక్ష సమయానికి గంటముందే టెక్నికల్ బృందం అభ్యర్థుల బయోమెట్రిక్, ఫింగర్ ఫ్రంట్స్, ఫోటో ఐడెంటిఫికేషన్ లో పరిశీలించి పరిక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాడఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీలు రామోజీ రమేష్, అంజనేయులు, వెంకటేశ్, రహెమాన్, సిఐలు పాల్గొన్నారు.

కొనిజర్లలో జీవన్ లాల్‌కి ఘనంగా జన్మదిన వేడుకలు

- అంబరానంటిన సంబరాలు

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ తనయుడు లావుడియా జీవన్ లాల్ కి తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ గా పదోన్నతి మరియు పుట్టినరోజు వేడుకలలో భాగంగా కొనిజర్ల ఎమ్మార్వో ఆఫీసు నుండి భారీ ర్యాలీలు నిర్వహించి బస్వాపురం జంక్షన్ లో అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైరా కమ్మవారి కల్యాణ మండపంకు సుమారు 2000 వేల మంది ఆడపడుచులు యువకులు జీవన్ అభిమానులు ర్యాలీగా బయలుదేరి లావుడ్యా జీవన్ లాల్ ని శాలువాలతో సన్మానించి పుట్టినరోజు మరి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోసు మధు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, ఎంపీటీసీల సంగం మండల అధ్యక్షులు బురా ప్రసాద్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ సురేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అద్దంకి చిరంజీవి, యువజన విభాగం అధ్యక్షులు వడిత్య రంగా, నాయకులు రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, ఏలూరి శ్రీనివాసరావు, రంగు సత్యనారాయణ, కొనకంచి మోషే, యాసా సత్యనారాయణ, గడల నరేంద్ర, మిట్టపల్లి శ్రీను, యర్రా రామారావు, యాసా నరసింహరావు, బండి రామారావు, వింజం పిచ్చయ్య, నల్లమోతు లక్ష్మయ్య, తేజవత్ మదన్, చల్లా బాబు, దరవత్ బాబులాల్, సురభి వెంకటప్పయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, షైక్ దాదా సాహెబ్, షైక్ గాలిబ్ పాషా, వింజం వెంకటేశ్వరరావు, కోసూరి లాల్ కృష్ణ, కసగంటి రావు, గండమాల ఆశీర్వాదం, కావూరి శ్రీను, లకవత్ దేవేందర్, షైక్ జాన్ పాషా, బోడా వెంకన్న, ఉట్కూరి రంజిత్, చల్లా బాస్కర్, కందుల ఏడుకొండలు, పాలకుర్తి వీరయ్య, సైదులు, జట్టి కృష్ణ, చింతల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్ వివరాలివ్వండి: హైకోర్టు

అమరావతి, జులై 29: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని హైకోర్టు ఉన్నత విద్యాశాఖను ఆదే శించింది. ఈ విద్యా సంవత్సరం (2022-23) ప్రవేశాలను ఆన్‌లైన్ ద్వారానే చేపట్టాలంటూ ఉన్నత విద్యా మండలి ఈ నెల 22వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి.

ఈ వ్యాజ్యంపై హైకోర్టు న్యా యమూర్తి జస్టిస్ మంతోజు గంగారావు విచారణ జరిపారు. పిటిషనర్ల తరుపు న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు. డిగ్రీలో ఆన్‌లైన్ ప్రవేశాలను తప్ప నిసరి చేస్తూ ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ ఇచ్చిందని కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ న్యాయవాది కె రఘు వీర్ జోక్యం చేసుకుంటూ ఈ ఏడాది ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్ ప్రారంభమైందని చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలు అందజేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి విచారణ ఆగస్టు 1వ తేదీకి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మొహర్రం 1444 హిజ్రీ ..మొదటి రోజును ప్రకటించిన-సౌదీ అరేబియా

న్యూఢిల్లీ, జులై 29: మొహరం మొదటి రోజుని ప్రకటించింది సౌదీ అరేబియా..మొదటి రోజు జూలై 30, 2022 శనివారం ఉంటుందని సౌదీ ప్రెస్ ఏజెన్సీ (ఖాఖం) ప్రకటించింది. కొత్త ఇస్లామిక్ సంవత్సరం-1444 ంఊ ప్రారంభాన్ని సూచించే నెలవంక సౌదీ అరేబియాలో గురువారం సాయంత్రం కనిపించలేదని తెలిపింది. ఉమ్ముల్ ఖురా క్యాలెండర్ (హిజ్రీ క్యాలెండర్) ప్రకారం, జూలై 29, 2022 శుక్రవారం, ఇస్లామిక్ సంవత్సరంలో చివరిది- 1443 ంఊ .. జుల్ హిజ్జా 30వ రోజు వచ్చింది. ముహర్రం ఇస్లామిక్ కొత్త సంవత్సరం లేదా హిజ్రీ కొత్త సంవత్సరం ఈ ప్రారంభాన్ని సూచిస్తుంది.దీనిని ఇస్లామిక్ క్యాలెండర్, హిజ్రీ క్యాలెండర్ అని కూడా పిలుస్తారు. ఇది ముహర్రంతో ప్రారంభమై జుల్ హిజ్జాతో ముగిసే పన్నెండు నెలలతో కూడిన చంద్ర క్యాలెండర్.

ప్రతి నెల చంద్రుని దర్శనంతో ప్రారంభమవుతుంది.ఈ క్యాలెండర్ 1,440 సంవత్సరాలకు పైగా కొనసాగుతోందది.. రంజాన్ ప్రారంభం, ఈద్-ఉల్-ఫితర్ .. హజ్ తీర్థయాత్ర ప్రారంభంతో సహా ముఖ్యమైన ఇస్లామిక్ ఈవెంట్‌ల తేదీకి ఈ క్యాలెండర్ ని ఉపయోగిస్తున్నారు. 639 ంఆలో రెండవ ఖలీఫా అయిన ఉమర్ ఇబ్న్ అల్-ఖత్తాబ్ క్యాలెండర్‌కు ప్రారంభ బిందువుగా ఇస్లామిక్ చరిత్రలో వలసలు అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటిగా పరిగణించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చాలా ముస్లిం మెజారిటీ దేశాలు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాయి. వీటిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (జంఇ), ఒమన్, సౌదీ అరేబియా, ఇండోనేషియా .. ట్యునీషియా ఉన్నాయి. కొంతమంది సున్నీ ముస్లింలు స్వచ్ఛందంగా ఉపవాసం చేయడం ద్వారా ఈ రోజును ప్రారంభిస్తారు. మొహర్రం మొదటి పది రోజులు ముస్లింలకు-ముఖ్యంగా షియా ముస్లింలకు గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి- 680 ంఆలో కర్బలా యుద్ధంలో మరణించిన ప్రవక్త ముహమ్మద్ మనవడు హుస్సేన్ ఇబ్న్ అలీ అల్-హుస్సేన్ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తారు.

అల్-హుస్సేన్ మరణం మొహర్రం పదవ రోజున జరిగింది.. దీనిని అషురా అని పిలుస్తారు. దీనిని షియా ముస్లింలు అనేక విధాలుగా స్మరించుకుంటారు. బహిరంగ సంతాప వ్యక్తీకరణలు .. ఇరాక్‌లోని కర్బలాలోని అల్-హుస్సేన్ మందిరాన్ని సందర్శించడం వంటి వాటిని చేస్తారు. ప్రవక్త నూహ్ (నోహ్) ఓడను విడిచిపెట్టినప్పుడు ..మూసా ఈజిప్ట్ ఫారో నుండి దేవుడు రక్షించబడిన రోజు కాబట్టి అషురా రోజు కూడా ప్రాముఖ్యతను కలిగి ఉంది.

ప్రైవేటు రంగంలో టెలికాం వ్యవస్థ..

న్యూఢిల్లీ, జులై 29: భారత దేశంలో టెలికమ్యూనికేషన్ రంగంలో అతి పురాతన మైనది డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సంస్థ. దానిని 2000 సంవత్సరంలో ప్రభుత్వం పెట్టుబడులను ఉపసంహరించుకోని భారత సంచార్ నిగం లిమిటెడ్‌గా పేరు మార్చి కార్పొరేషన్ రూపు దిద్దుకొంది. మారుమూల ప్రాంతాలకు, సరిహద్దు ప్రాంతాల్లో, భద్రత, రక్షణ ప్రదేశాలకు విస్తరించిన సంస్థ బిఎస్ఎన్ఎల్. భారత దేశంలో 7.5 లక్షల ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ కలిగి ఉంది.ప్రైవేట్ రంగంలోని జియో ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ 3.25 లక్షల కి.మీ, ఎయిర్ టెల్ 2.5లక్షల కి.మీ, వోడా ఫోన్ ఐడియా 1.6 కి.మీ మాత్రమే కలిగి ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో బ్రాడ్ బ్యాం డ్ ఇంటర్ నెట్ కనెక్షన్ కలిగి ఉన్నవి.బిఎస్ఎన్ఎల్ భారత దేశంలో ని పల్లెటూరు ప్రాంతాల్లో 17,000 నుండి 18,000 టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు గల ఏకైక సంస్థ. తన సేవల ద్వారా వచ్చిన సంపాదన తోనే తన ఖర్చులను భరిస్తోంది. 2000 సంవత్సరాల్లో ఏర్పడిన సమయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలిఫోన్స్ సంస్థకు చెందిన 3.25 లక్షల ఉద్యోగుల జీతాలను సుమారు 1.5 లక్షల కోట్ల రూపాయల ను చెల్లిస్తుంది.

టెలికామ్ రంగంలో 118కోట్లమొబైల్ చందాదా రులు కల్గిన భారత దేశం ప్రపంచంలోనే రెండవది. 75 కోట్లమంది ఇంటర్ నెట్ చందాదారులు కలిగి ఉండి మొబైల్ అప్లికేషన్స్ డౌన్లోడ్ చేయడంలో రెండవ స్థానం కలిగి ఉంది.బిఎస్ఎన్ఎల్ కారణంగా ప్రపంచంలో ని మిగిలిన డేటా తో పోలిస్తే అతి చౌకగా ప్రజలకు లభిస్తుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన టెలి కమ్యూ నికేషన్ రంగంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రవేశం కొరకు 1995లో, 1997 లో మొబైల్ సేవలకు అనుమతించిన ప్రభుత్వం, బిఎస్ఎన్ఎల్ 2000 సంవత్సరంలో ఏర్పడినప్పటికీ 2002మొబైల్ సేవలకు అనుమతించక పోవడానికి కారణం ప్రభుత్వ రంగంలోకి కార్పొరే ట్ శక్తుల ప్రవేశం కొరకు ద్వారాలు తెరిచి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల కు స్వంచ్ఛంద విరమణ పథకం ప్రవేశపెట్టి ఉద్యోగులను ఇంటికి పంపడం వెనుక ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం దాగివున్నదని జగద్విదితమే. ఈ విధానం కొనసాగితే ప్రజలకు చౌక్‌గా లభించే టెలికమ్యూనికేషన్ సేవల ధరలు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం రైల్వే నిర్వహణ బాధ్యతల నుంచి ప్రభుత్వాలు మెల్ల మెల్లగా వైదొలగిన తరువాత టికెట్ ధరలు, యూజర్ చార్జీలు పెరిగినట్లే ప్రజలకు టెలికామ్ సేవలు కూడా సామాన్య ప్రజలు భరించలేని స్థితి నెలకొన గలదు.

ఇన్నోవా-ఆటో ఢీ.. ఆరుగురు మృత్యువాత

న్యూఢిల్లీ, జులై 29: ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాల్లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా ? ఆటో ఢీకొట్టుకోగా.. ఆరుగురు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఏడు, పదేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులున్నారు. వాహనాలు వేగంగా ఢీకొట్టుకోగా.. మృతదేహాలు వాహనాల్లోనే ఇరుకుపోయాయి.

సమాచారం అందుకున్న పోలీస

తెలుగు జాతి ప్రఖ్యాతిని నలుమూలలకు చాటిన గొప్ప మహనీయుడు : సినారె

రాజన్న సిరిసిల్ల, జులై 29 (నేటినిజం ప్రతినిధి): తెలుగు జాతి ఖ్యాతిని నలుమూలలు చాటిచెప్పిన మహనీయుడు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి అని వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు .శుక్రవారం హన్మాజీపేట గ్రామ ముద్దు బిడ్డ , జ్ఞానపీఠ అవార్డు గ్రహీత , గేయ రచయిత , ఆచార్య డా . సి . నారాయణ రెడ్డి (సినారె) జయంతి సందర్భంగా వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి డాక్టర్ .సి.నారాయణరెడ్డి చిత్రపటానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయి తెలుగు సాహిత్య సత్తా చాటిన మహోన్నత సాహితీవేత్త డాక్టర్ సి నారాయణరెడ్డి అని అన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జింకె శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్ ,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి , బొల్లారం , మల్లారం సర్పంచ్లు లచ్చయ్య , తిరుపతి ,టీఆర్ఎస్ నాయకులు మధు, ఆదిరెడ్డి, సంతోష్, లచ్చిరెడ్డి ,ఎల్ రెడ్డి శేఖర్, రవి ,గోవర్దన్ పోచయ్య మహేష్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు

ట్విస్టెడ్ ఫోర్క్ రెస్టారెంట్ ప్రారంభించిన : ఖమ్మం మేయర్ సుడా చైర్మన్

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల11 వ డివిజన్ మమత రోడ్ నందు శుక్రవారం ప్రోప్రైటర్లు లోహిత్ వెన్లీ – తేజ నూతనంగా ఏర్పాటు చేసిన ట్విస్టెడ్ ఫోర్క్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరై ప్రారంభించారు.

అనంతరం ట్విస్టెడ్ ఫోర్క్ రెస్టారెంట్ ప్రోప్రైటర్లు ముఖ్య అతిథులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, కార్పొరేటర్లు సరిపూడి రమాదేవి సతీష్, బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్, 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు. మురళి, సుడా డైరక్టర్లు మందడపు రామకృష్ణ, ముక్తార్ షేక్, నాయకులు చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, అంజిరెడ్డి, పాపారావు, ధనాల శ్రీకాంత్, సాయి, చైతన్య, జాని, గోపాల్ దీపు, దినేశ్, మిన్ని, ప్రశాంత్, దినేష్ వెన్లీ, అన్వేష్, ఉదయ్ గౌడ్, అబ్దుల్, ట్విస్టెడ్ ఫోర్క్ రెస్టారెంట్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖిల భారత జిల్లా న్యాయ సేవల ప్రాధికారసంస్థ ఒకటో సమ్మేళనం ప్రారంభ సదసు

న్యూఢిల్లీ, జులై 29: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 వ సంవత్సరం జులై 30 వ తేదీ నాడు ఉదయం పూట 10 గంటల కు విజ్ఞాన్ భవన్ లో జరిగే అఖిల భారత జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ ల ఒకటో సమ్మేళనం యొక్క ప్రారంభ సదస్సు ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (ఎన్ఎఎల్ఎస్ఎ) 2022వ సంవత్సరం జులై 30వ మరియు 31వ తేదీల లో విజ్ఞాన్ భవన్ లో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ ల (డిఎల్ఎస్ఎ స్) ఒకటో జాతీయ స్థాయి సమావేశాల ను నిర్వహించనుంది. డిఎల్ఎస్ఎ లన్నింటి మధ్య ఏకరూపత తెచ్చందుకు మరియు సమన్వయాన్ని నెలకొల్పేందుకు ఒక ఏకీకృత ప్రక్రియ ను రూపొందించడం గురించి ఈ సమావేశాల లో చర్చ జరుగుతుంది.

దేశం లో మొత్తం 676 జిల్లా వారీ న్యాయ సేవల ప్రాధికార సంస్థ లు (డిఎల్ఎస్ఎ స్) ఉన్నాయి. ఈ ప్రాధికార సంస్థల కు జిల్లా న్యాయమూర్తి నాయకత్వం వహిస్తున్నారు. జిల్లా న్యాయమూర్తి వీటికి చైర్ మన్ గా కూడా వ్యవహరిస్తుంటారు. డిఎల్ఎస్ఎ లు మరియు రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ లు (ఎస్ఎల్ఎస్ఎ స్) ద్వారా వివిధ న్యాయ సహాయం మరియు చైతన్యం సంబంధిత కార్యక్రమాల ను ఎన్ఎఎల్ఎస్ఎ అమలు పరుస్తుంటుంది. ఎన్ఎఎల్ఎస్ఎ నిర్వహిస్తున్నటువంటి లోక్ అదాలత్ లను డిఎల్ఎస్ఎ లు క్రమబద్ధం చేస్తూ, తద్వారా న్యాయస్థానాల పై భారాన్ని తగ్గించే దిశ లో సైతం తోడ్పాటు ను అందిస్తున్నాయి.

ఏరియా ఆస్పత్రి సేవలు అభినందనీయం

ఏరియా ఆస్పత్రి డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్ రాపెల్లి శ్రీధర్

రాజన్న సిరిసిల్ల, జులై 29 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఏరియా ఆసుపత్రి లో మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టిన కోన పల్లి గ్రామానికి చెందిన చింతలకోటి మాలశ్రీ ,, ఏరియా ఆసుపత్రి నుంచి ఉయ్యాల కానుకగా అభినందనీయం అని ఏరియా ఆసుపత్రి డెవలప్ మెంట్ కమిటీ మెంబర్,, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ లేకుండా సాధారణ కాన్పులు ప్రోత్సహిస్తూ వారికి ఊయలలు కుడా ఇవ్వటం హర్ష దగ్గ విషయం అని పేర్కొన్నారు,, ఎమ్మెల్యే రమేశ్ బాబు సహకారంతో రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని ఏరియా ఆస్పత్రి టీమ్ కు ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో సుపెరిడే0ట్ డాక్టర్ మహేష్,,ఆర్ఎంఓ సంతోష్ కుమార్ చారి, ఆఫీస్ సూపరిడెంట్ నాగరాజు హాస్పిటల్ సిస్టర్స్ భాగ్య,, సునీత పాల్గొన్నారు

ములుగు ఎమ్మెల్యే సీతక్క గారి పిలుపుతో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (RDT) సహకారంతో గోదావరి ముంపుకు గురి అయిన వరద బాధితులకు సహాయం

ములుగు ఎమ్మెల్యే సీతక్క గారి పిలుపు తో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఖీఆు) సహకారంతో గోదావరి ముంపుకు గురి అయిన వరద బాధితులకు ఏటూరునాగారం మండల కేంద్రంలో 3 వ వార్డు,4వ వార్డు,5 వ వార్డు అలాగే రాంనగర్ ఉ లంబాడీ తండ గ్రామాలకు 900 కుటుంబాలకు సహాయం చేసిన ట్రస్ట్ బృందం కాంగ్రెస్ నాయకులు

ఈ రోజు ఎమ్మెల్యే సీతక్క గారు గోదావరి ముంపు గ్రామాలను ఆదుకోవాలని పేద ప్రజలను ఆదుకోవాలని కోరడం తో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఖీఆు) వారి సహకారంతో ఏటూరునాగారం లోని 3 వ వార్డు,4 వ వార్డు,5వ వార్డు అలాగే రాంనగర్, లంబాడీ తండ గ్రామాలకు 350 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 2 చద్దర్లు ,రెండు కిలో అయిల్ పెకెట్స్,5 కిలోల కంది పప్పు,15 కిలోల బియ్యం ,ఉల్లిగడ్డ,కిలో ఉప్పు, కారం,పసుపు,గోధుమ పిండి, 1చాప దాదాపు 3000 వేల రూపాయలు విలువ చేసే కిట్టును ప్రతి కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఖీఆు) వారి బృందం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్నడ, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యూబ్ ఖాన్ఉమండల అధ్యక్షులు చిటమట రఘు గారు మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎక్కడ ప్రజలకు కష్టం వచ్చిన మొదటిగా వచ్చేది సీతక్క అని వరదలకు ఏటూరు నాగారం లోనే వారం రోజులు ఉండి అందరికీ తనకు తిచిన సహాయం అలాగే స్వచ్ఛంధ సంస్థల ను సంప్రదించి వారి ద్వారా ఈ ప్రాంత పరజలుకు సహాయం అందిస్తున్న సీతక్కకు అలాగే స్వచ్ఛంధ సంస్థలకు ప్రత్యక్ష ధన్యవాదాలు తెలియజేశారు మీకు ఈ మా ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య ,మాజీ ఎంపిటిసి వావిలాల నర్సింగరావు,ముక్కెర లలయ్య ,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎట గౌస్, టౌన్ అధ్యక్షులు సులేమాన్ ,మండల ఉపాధ్యక్షులు రియాజ్, జిల్లా యూత్ మీడియా ఇంచర్జ్ గద్దల నవీన్ మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్,టౌన్ యూత్ అధ్యక్షులు,లక్కీ ,సరుకొప్పుల శ్రీను, కట్కూరి రాధిక, మానస ముస్తాఫ్ ,నగవత్ కిరణ్,సదనపెల్లి లక్ష్మయ్య, కాయ్యుం ,దావూద్,రెహమాన్, సంపత్, కొండగిర్ల పోషలు, డొంగిరి మధు,దుర్గం అర్జున్, సోదరి హరీశ్,శకర్,సునరికని శ్రీను ,రాంబాబు, రతన్, ఫరూక్,అలి, ప్రభాకర్,సంపత్, విక్రమ్, రమేష్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు ఆదివారం 31 న నిర్వహించే మోడల్ కానిస్టేబుల్ పరీక్షను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోండి

ఉమ్మడి వరంగల్ ములుగు జిల్లా, జులై 29: భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జులై 31 తేదీన నిర్వహించే మోడల్ కానిస్టేబుల్ పరీక్షను అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి రత్నం. ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్ విడుదల చేసిన ఆయా పరీక్షలకు సంసిద్ధమవుతున్న అభ్యర్థులకు మరింత మెరుగైన ఫలితాలు పొందే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలను నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుంది అని అదే సందర్భం గా ఇప్పుడు కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా వారి యొక్క మేధస్సును మరింత మెరుగుపరుచుకునే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మోడల్ కానిస్టేబుల్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి పరీక్షలకు సంసిద్ధమవుతున్న ప్రతి ఒక్క అభ్యర్థి కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు ఈ సందర్భంగా కోరడం జరిగింది. అర్హత కలిగిన అభ్యర్థులందరూ వంద రూపాయల ఎంట్రీ ఫీజు తో వారి పేరు నమోదు చేసుకోవాలని ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుంది

ఆసక్తిగల అభ్యర్థులు పేరు నమోదు చేసుకోవడానికి 9494277593 9848328635,9652755659, నెంబర్లకు సంప్రదించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అనిల్.రాజేందర్,ప్రవీణ్, రాజేష్ లు పాల్గొన్నారు

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో ఘనంగా శ్రావణ మాస ఉత్సవవేడుకలు

కరీంనగర్, జులై 29: (నేటినిజం ప్రతినిధి): అల్ఫోర్స్ ఇ – టెక్నో స్కూల్లో శుక్రవారం శ్రావణమాసం ఆరంభం సందర్భంగా శ్రావణోత్సవ వేడుకలకు ఘనంగా జరిగా యి.ఈ కార్యక్రమం వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్రెడ్డి హాజరై ప్రారంభించారు . ప్రారంభానికి ముందు వారు జ్యోతిప్రజ్వలన చేసి శ్రీమహాలక్షిమాత చిత్రపటానికి వారు పూజా కార్యక్రమాన్ని ఆచరించి విద్యార్థులందరికి ఆశీస్సులందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో వివిధ శుభకార్యాలను మరియు పుణ్య కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో నిర్వహిస్తారని తద్వారా ముక్కోటి దేవతల కృపను పొందగలుగుతామని అభిప్రాయపడ్డారు . శ్రావణ మాసం అనగానే చాలా మందికి గుర్తుకు వచ్చేది వరలక్ష్మి శుక్రవారమని ఈ పరమ పవిత్రమైన రోజున మహిళామూర్తులందరు సౌభాగ్యవతులై పలు రకాల గౌరీ వ్రతాలను చేపట్టి తోటి మహిళలతో ఆనందాన్ని పంచుకోవడమే కాకుండా వాయనాలు ఇస్తారని గుర్తుచేశారు . అన్న చెల్లలు మరియు అక్కా తమ్ముల్ల బంధాన్ని పటిష్టపరిచే రాఖీ పౌర్ణమి ఈ మాసంలోనే వస్తుందని ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందించడమే కాకుండా సంభందాలను పటిష్టపరుస్తాయని వారు అభిప్రాయపడ్డారు . ప్రపంచం వ్యాప్తంగా ఈ వేడుకను చాలా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని గుర్తుచేస్తూ ఇదే మాసంలో శ్రీకృష్ణుని జన్మ చోటుచేసుకున్నదని వారి జన్మనే అత్యంత ప్రీతికరమైన శ్రీకృష్ణాష్టమిని చాలా ఉత్సాహంతో మరియు భక్తితో నిర్వహించుకుంటామని మరియు సమాజానికి శ్రీకృష్ణుడు అందించిన భోదనను తెలియపరుస్తామని వారు చెప్పారు . తేది .29.07.2022 వేడుకలలో భాగంగా నిర్వహింపబడినటువంటి శ్రీ నవదుర్గా నమోస్తుతె : మరియు శ్రీ అష్టలక్ష్మి పాహిమాం గేయాలు ప్రత్యేక శోభను తెచ్చింది . శ్రావణ మాసంలో చేపట్టేటువంటి వివిధ పూజా కార్యక్రమాలను విద్యార్థులు నాటిక రూపంలో తోటి వారికి చక్కగా తెలియజేశారు . పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా ఇటీవల కాలంలో నిర్వహింపబడిన వివిధ విభాగాల ఎన్నికల ఫలితాలను ప్రకటించి నూతనంగా ఎన్నికైన వివిధ విభాగాల క్యాప్టెన్స్ మరియు వైస్కెప్టెన్స్ ల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగినది . అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నాయనమ్మ ఏది మన వైనం అమ్మ , వచ్చిందమా శోభ ..... శ్రావణ శోభ తెచ్చిందమ్మ ..... శ్రావణ కళ , వరలక్ష్మి రావమ్మ మా ఇంటికి రావమ్మ నృత్య ప్రదర్శనలు చాలా ఆలోచింపచేశాయి . వేడుకలలో భాగంగా పాఠశాలను వివిధ పూల దండలతో చాలా చక్కగా అలకరించి వివిధ రకాల ముగ్గులు వేసి శ్రావణ శోభను ఉట్టిపడేలా చేశారు . సుమారు 450 విద్యార్థులు వివిధ రంగుల దుస్తుల్లో విచ్చేసారు మరియు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు మరియు విధార్థులు పాల్గొన్నారు .

వేములవాడ-యాదాద్రి బస్సు ప్రారంభించిన డి ఎస్పీ నాగేంద్ర చారి

రాజన్న సిరిసిల్ల, జులై 29 (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రముఖ శైవక్షేత్రమయిన వేములవాడ నుండి యాదాద్రి లక్ష్మీ నృసింహుని దర్శించుకునేందుకు భక్తులకు వీలుగా వేములవాడ,పరిసర గ్రామాల ప్రజలకు, భక్తులకు వీలుగా వేములవాడ డి. ఎస్పీ. నాగేంద్ర చారి బస్సును ప్రారంభించారు.

ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజలకు, భక్తులకు గొప్ప రవాణా సౌకర్యాన్ని కల్పించిందని, ఈ సందర్భంగా వేములవాడ డిపో మేనేజర్ భీమ్ రెడ్డి ని అభినందించారు.

అనంతరం డిపో మేనేజర్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుండి వేములవాడ– యాదాద్రి కి ఉదయం 7.00 గంటలకు, మధ్యాహ్నం 12.30 గంటలకు, యాదాద్రి–వేములవాడ కు ఉదయం 11.30 గంటలకు, సాయంత్రం 04.45 గంటలకు బస్సు సౌకర్యం కలదు. కావున ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ డిపో మేనేజర్ భీమ్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఆర్ టి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ఏనుగు మనోహర్రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 29 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి లో ఇటీవల మరణించిన "రాగిరి వెంకటేష్,"దండుగుల కనకయ్య కుటుంబాలన పరామర్శించి ఓదార్చారు .మృతుల కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావటంతో వారికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నీలం కల్యాణి – శేఖర్, జడల చిన్న శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ కాశ శ్రీనివాస్, ఆకుల రాజు, డా.శ్రీనివాస్,శివరాత్రి దేవయ్య గండికోట రాజయ్య తదితరులు ఉన్నారు...

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సీఐ ఓ. మురళి

ఖమ్మం, జులై 29: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిధిలో ఉన్న బోనకల్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న రైటర్ భాస్కర్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం 75000/- వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ. మురళి, తన వంతుగా ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి కావలసిన అనేక ఆర్థిక సదుపాయాలు కల్పిస్తామని సిఐ ఓ. మురళి హామీ ఇచ్చారు. భాస్కర్ కుటుంబ సభ్యులు సిఐ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏపీలో పులుల సంఖ్య పెరుగుదల : మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి, జులై 29: ఆంధ్రప్రదేశ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అటవిశాఖ మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. ఏపీలో దాదాపుగా 75 పులులు సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని ఆయన వివరించారు. శేషాచలం అటవిప్రాంతాన్ని కారిడార్‌గా చేసుకుని పులు సంచరిస్తున్నాయని, ఇవి పాపికొండల వైపు కూడా సంచరిస్తున్నాయని తెలిపారు.

అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని ఎస్వీ జంతు ప్రదర్శన శాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. 2018లో ఉన్న పులుల సంఖ్య కంటే 60 శాతం పులులు పెరిగాయని వివరించారు. భారతదేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్ నాగార్జునసాగర్ , శ్రీశైలం మధ్య ఉందని అన్నారు. పులుల సంఖ్య మరింత వృద్ధి చెందేలా అధికారులు మరిన్ని చర్యలు తీసుకోవాలని అటవిశాఖ అధికారులకు సూచించారు.

తెలంగాణ వచ్చాక బాల్య వివాహాలు తగ్గాయి : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, జులై 29 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం వచ్చాక బాల్య వివాహాలు బాగా తగ్గాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన పై జిల్లా ఐసీడీఎస్ అధ్వర్యంలో తొర్రూరులో నిర్వహించిన సదస్సును మంత్రి ప్రారంభించి మాట్లాడారు.

చిన్న వయసులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. చిన్న వయస్సులోనే గర్భవతులు కావడంతో ప్రసూతి మరణాలు , శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయన్నారు. రక్త హీనత ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

బాల్య వివాహాల కట్టడికి టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

బాల్య వివహాలు చట్టరీత్యా నేరం అన్నారు. బాల్య వివాహాల గురించి సమాచారం తెలిస్తే ఎవరైనా ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.